విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 23 సెప్టెంబరు 2024 | 8 పేజీలు

సర్వీస్ రోడ్డు కోసం

రోడ్డెక్కిన రైతులు

- చిత్తూరు-తచ్చూరు ఎక్స్‌ప్రెస్ హైవే వద్ద వంట వార్పు
- రహదారి దిగ్బంధనం
- భూములు ఇచ్చిన రైతుల సమస్య పరిష్కరించే వరకు ఉద్యమం కొనసాగిస్తాం
- సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

వార్త మెయిన్‌లో

కంటైనర్ లారీని ఢీకొన్న కారు

- ముగ్గురు దుర్మరణం
- ఒకరికి తీవ్ర గాయాలు
- ఐదుగురికి గాయాలు
- జాతీయ రహదారిపై చిల్లకూరు పోలీస్‌స్టేషన్ వద్ద ఘటన

విశాలాంధ్ర-చిల్లకూరు: మండలపరిదిలోని జాతీయ రహదారిపై చిల్లకూరు పోలీసు స్టేషన్ సమీపంలో ఆదివారం ఆగిఉన్న కంటెయినర్ లారీని, మారుతి ఎర్టిగా కారు వెనుక నుండి ఢీకొనడంతో, ముగ్గురుప్రాణాలు కోల్పోయారు. మరో మహిళ తీవ్రంగా గాయపడ్డారు. చిల్లకూరు పోలీసువారు తెలిసిన సమాచారం మేరకు వడ్ల వెన్నెల (7), గోనెల బాబు (50), డ్రైవర్ కొత్తపల్లి జగదీశ్వర్ (40) మరణించారు. గోనెల మాధవి పరిస్థితి విషమంగా ఉండటంతో, గూడూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరు లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. స్వల్ప గాయాలైన క్షతగాత్రులకు గూడూరు ఆసుపత్రిలో చికిత్స అందించారు. ప్రమాదానికి గురైన కారు తీర్థ యాత్ర ల సందర్శన కోసం నెల్లూరు నగరానికి చెందిన వనంతోపు ప్రాంతంలో ని సమీపబంధువులు డ్రైవర్‌తో సహా పదిమంది కంచి, కాణిపాకం, తిరువన్నామలై తదితర దేవాలయాల సందర్శన అనంతరం తిరుగు ప్రయాణం లో ఈ దుర్ఘటన జరిగింది. గోనెల లక్ష్మీ, వడ్ల కళ్యాణి, రాధమ్మ, వడ్ల వెన్నెల స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మరో బాలుడు ఎలాంటిది జరగకుండా ప్రమాదం నుంచి బయటపడ్డాడు. ప్రాథమికంగా డ్రైవర్ నిద్ర మత్తులో ఉండటంతో ప్రమాదం జరిగింది అని తెలుస్తోంది. జాతీయ రహదారిపై కంటేయినర్ లారీ ఆగడం ప్రమాదానికి అసలు కారణం. జాతీయ రహదారిపై స్వర్ణ టోల్ వేస్ వారు, జాతీయ రహదారి పర్యవేక్షణ అధికారులు, జిల్లా పోలీసు యంత్రాంగం ఉన్నా వీరి మధ్య సమన్వయం ఏమాత్రమూ ఉండటం లేదు. సంబంధించిన అదికారులు భద్రతా చర్యలు తీసుకుంటున్నామని చెప్తారు. ఇటీవల ఆగిఉన్న లారీని సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో బస్సు ఈ ప్రమాదం స్థలానికి షుమారు ఒక కిలోమీటర్ దూరంలో ఢీకొనడంతో నిండు ప్రాణాలు కోల్పోయారు. లెక్కకుమించిన ప్రమాదాలు జరుగుతున్న విషయం సంబంధిత అధికారులకు తెలుసు. చర్యలు తీసుకుంటామని చెబుతూనే ఉన్నా భాద్యత ఎవరు తీసుకోవాలన్నది అర్థం కాకుండా ఉంది.

తిరుమలలో నేడు శాంతి యాగం

- నెయ్యి నాణ్యత పై నిరంతర పరీక్షలు
- టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడి

వార్త మెయిన్‌లో



ఏఎం పురం రోడ్డును తవ్వేశారు.. పనులను మరిచారు

పట్టించుకోని రోడ్లు భవనాల శాఖ అధికారులు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం లోని వివిధ మార్గాల్లో గత మూడేళ్లుగా యదేచ్ఛగా కంకర, గ్రావెల్ ట్రిప్పర్లు ఓవర్ లోడింగ్తో పరుగులు తీయడంతో తారు రోడ్లన్నీ ధ్వంసమై గుంతల మయంగా మారింది. కొన్ని మార్గాల్లో అయితే ఓవర్ లోడింగ్ లారీల తాకిడికి కంకర తేలిపోవడంతో అడుక్కో గుంత ఏర్పడి తారు రోడ్లు సైతం మట్టి రోడ్లుగా మారిందంటే అతిశయోక్తి కాదు. ఇందుకు సత్యవేడు మండలం అలిమేలు మంగాపురం రోడ్డె నిదర్శనంగా నిలుస్తోంది. అయితే ఈ రోడ్డు అధ్వానంగా మారడంతో దీన్ని పూర్తి స్థాయిలో మరమ్మతు పనులకు గాను రోడ్లు భవనాలు శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఈ నేపథ్యంలో రోడ్డు మరమ్మత్తు పనుల కోసం 40 లక్షల రూపాయలు మంజూరైనట్టు స్థానిక రోడ్లు భవనాల శాఖ ఏఈ ఇబ్రాయిల్ పేర్కొన్నారు. ఈ నిధులతో వెంకటరాజు కండ్రిక గ్రామం నుంచి వయా ఏఎం పురం మీదుగా దాదాపు నాలుగు కిలోమీటర్ల మేర రోడ్డు మరమ్మతు పనులను చేయాల్సి ఉన్నట్టు ఆయన చెప్పారు. ఇందుకు అనుగుణంగానే పనులు దక్కించుకున్న సంబంధిత గుత్తేదారుడు రెండు నెలల క్రితమే రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించారు. ఇందులో భాగంగానే అక్కడక్కడ గుంతల మయంగా మారి కంకర తేలిన రోడ్డును ప్రోక్లైన్ వాహనం ద్వారా తవ్వి తొలగించారు. తదనంతరం పనులు చేపట్టకుండా వదిలేసారు. ఈ నేపథ్యంలో ఏఎం పురం మార్గంలో కంకర పూర్తిగా

2లో

రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబు సాక్షాత్తూ శ్రీవారిని అడ్డం పెట్టుకున్నారు

- నీచ రాజకీయాలు చేసేందుకు కూడా చంద్రబాబు వెనకాడరు
- చంద్రబాబు నీకు పాప పరిహారం తప్పదు
- మేము తప్పు చేస్తే రక్తం కుక్కుకుని చావాలని స్వామిని కోరుతున్నా
- సీబీఐ, సుప్రీంకోర్టు జడ్జితో విచారణ చేపట్టాలని కోరుతున్నాం
- లడ్డూ వ్యవహారంపై ప్రధాని కూడా స్పందించాలి

2లో

మహిళలకు అండగా మహిళా నేత సుధా రెడ్డి

విశాలాంధ్ర–చంద్రగిరి: ఆంధ్రభోజుడుగా పేరు గాంచిన శ్రీకృష్ణదేవరా యలు నడయాడిన చంద్రగిరి ప్రాంతంలో మహిళల శక్తికి తిరుగు లేదని చంద్రగిరి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి అన్నారు. చంద్రగిరి పట్టణంలోని ఎం ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం చంద్రగిరి నియోజకవర్గ మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పులివర్తి సుధా రెడ్డికి మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఆత్మీయ సమావేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఊయలలు ఊపే మహిళల చేతులు అవసరమైతే కత్తి పట్టి కూడా కథనరంగంలో శత్రువులను తరిమికొట్టగలరని నిరూపించిన ఝాన్సీ లక్ష్మీబాయి వారసులం మనం అని అన్నారు. చంద్రగిరిలో 30 సంవత్సరాల చరిత్రను తిరగరాయటంలో మహిళలు కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. గత పాలకుల దోపిడీని దౌర్జన్యాలను మహిళలు ఎండగట్టడంలో ఎంతో ప్రముఖంగా వ్యవహరించారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని గత ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిన సమయంలో చంద్రగిరి మహిళలు నిర్వహించిన మహిళా కవాతు తాడేపల్లి పాలస్ ను కంపింప జేసిందని తెలిపారు. ఆపదలో పడ్డ ప్రజాస్వామ్యాన్ని, కష్ట కాలంలో తెలుగుదేశం పార్టీనీ అక్కున చేర్చుకుని ఆదుకున్నది మహిళలే అని కీర్తించారు. అందుకే ఎన్డీఏ కూటమిలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్ మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించడానికి నిర్విరామంగా కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. ఎన్నికలకు ముందు చంద్రగిరి నియోజకవర్గంలో తాను చేపట్టిన ఎన్నో కార్యక్రమాలకు మహిళలు అపూర్వ ఆదరణ చూపారని, అడుగడుగున ఆప్యాయతను పంచి, వెన్ను తట్టి ప్రోత్సహించారని కొనియాడారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో తల్లికి వందనం, మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడానికి ప్రతి నెల 1500 రూపాయలు ఆర్థిక సహాయం అందించటం. ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వటం, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు పది లక్షల వరకు ఇవ్వటానికి ప్రకటించటం మహిళల అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేయడానికేనని చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో ఎంతో మంది మహిళలు మానప్రాణాలను పోగొట్టుకున్నారని, ఉనికే లేని దిశా చట్టాన్ని ఉన్నట్లు గత పాలకులు పూటక దంపుడు ప్రసంగాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటి కూటమి ప్రభుత్వం మహిళలకు అన్ని విధాల అండదండలు అందించడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడ మహిళలకు అన్యాయం జరిగినా మనమంతా ముందుండి కాపాడుకుందా మని సుధా రెడ్డి పిలుపునిచ్చారు. నేటి ప్రభుత్వం మహిళల పక్షపాతని చెప్పవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గంలోని పలువురు మహిళలు పాల్గొన్నారు.

ఏఎం పురం రోడ్డును తవ్వేశారు..

పనులను మరిచారు

(మొదటి పేజీ తరువాయి) తెలిపోవడంతో పాదచారులకు అడుగు పెట్టలేని స్థితి ఏర్పడింది. పాదరక్షకులు లేకుండా అడుగుపెట్టితే పాదం గుల్ల అవుతుందని అక్కడ స్థానికులు ఆందోళన చెందుతున్నారు.దీంతో పాటు వాహనాలు ఆ మార్గంలో వెళ్లాలంటే ద్విచక్ర వాహనదారులు ప్రాణాలను అరిచేతిలో పెట్టుకునే పరిస్థితి ఏర్పడింది. పైగా కంకర తాకిడికి ద్విచక్ర వాహనాల టైర్లు కూడా పంచర్లు అయ్యే పరిస్థితి లేకపోలేదు. మరమ్మతులో భాగంగా కొన్నిచోట్ల బాగున్న తారు రోడ్డు కూడా తొలగించారు.అయితే రోడ్డును తొలగించిన గుత్తేదారుడు మరమత్తు పనులు చేపట్టకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్డును తొలగించి రెండు నెలలు పూర్తి అయిన ఇంతవరకు మరమ్మత్తు పనులు ప్రారంభించకపోవడంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సత్యవేడు రోడ్ల భవనాల శాఖ అధికారి ప్రేక్షకపాత్ర వహించడం విమర్శలకు దారి తీస్తోంది. కొత్త రోడ్డు నిర్మాణం కానీ, మరమత్తు పనులకు సంబంధించి ఒకతట్ట తారుకాంక్రీట్ను మండలంలోని ఏ మార్గంలో కూడా వేసిన దాఖలాలు లేవు.ఇప్పటికైనా సంబంధిత రోడ్ల భవనాల శాఖ ఉన్నతాధికారులు దీనిపై స్పందించి ఏఎం పురం రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

గ్రామీణ జానపద కళాకారుల

సమస్యల పరిష్కారానికై ఉద్యమిద్దాం

ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య

విశాలాంధ్ర–తిరుపతి: గ్రామీణ జానపద కళాకారుల సమస్యల పరిష్కారం కై ఐక్యంగా ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య పిలుపునిచ్చారు ఆదివారం స్థానిక బైరాగి పట్టెడ లోనే గంధమునేని శివయ్య మెమోరియల్ హాల్ నందు గ్రామీణ జానపద కళాకారుల గురువుల సమ్మేళన సమావేశం పి గురవయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ సమాజాన్ని చైతన్య పరచడానికి గ్రామీణ జానపద కలలే పుట్టినిల్లుగా నిలిచాయని అలాంటి జానపద కళలకు ప్రస్తుతం ఆదరణ కరువుతున్నందున కళాకారులు గురువులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కళాకారుల సమస్యల పరిష్కారం కై ఐక్యంగా కళాకారులందరూ ఉద్యమించాలని సూచించారు. ఏ తల్లి కైన బిడ్డంటే ఎంతో ముద్దు రా..... పల్లెల్లో జానపదం అంతే ముద్దురా అంటూ పల్లె కళలను గుర్తుకు తెచ్చారు. సమాజం అభివృద్ధి జరిగింది అంటే సంస్కృతి సంప్రదాయాలు నేటికీ సజీవంగా ఉండడానికి ప్రధాన భూమిక పోషించింది కళాకారులే అన్న విషయాన్ని పాలకులు మర్చిపోకూడదని అన్నారు గ్రామీణ జానపద కళలైన భజన కోలాటం బుర్రకథ హరికథ నాటక రంగం వీధి భాగవతం దప్పు ఇతర కళా సంస్థలు కు చెందిన కళాకారులకు గత 30 సంవత్సరాల పైగా కళ లనే నమ్ముకున్న గురువుల జీవితాలు దుర్భరంగా ఉంటున్నాయని గురువులను పట్టించుకునే వారే కరువై నారని వాపోయారు. కళాకారులకు ప్రధానంగా ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డులు ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు భక్తి పార్వస్యంతో కూడుకున్న అనేక దేవాలయాల వద్ద ప్రధానంగా టిటిడి లాంటి ధార్మిక సంస్థలలో జరిగే ఉత్సవాలలో గ్రామీణ కళాకారులచే ప్రదర్శనలు ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి ప్రధానంగా ఈ జిల్లా వాసులకు ప్రత్యేక ప్రాధాన్యత క్రమంలో అవకాశాలు ఇప్పించడం ద్వారా ఈ జిల్లా ప్రాచర్యం భక్తి పాటలతో తిరుమల హొరెత్తించేలా ప్రదర్శనలు ఇవ్వడానికి కళాకారులు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. చాలామంది పేద కళాకారులకు కనీసం ఇల్లు కూడా లేకపోవడం బయట ప్రాంతాల్లో ప్రదర్శనలు ఇవ్వడానికి వెళుతున్న సమయంలో ఆర్టిసి బస్సులలో ఉచిత బస్సు పాసులు మంజూరు చేయడం ద్వారా వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈరోజు తిరుపతి జిల్లాలో ఉన్న అనేకమంది భజన కోలాట వివిధ జానపద రంగాలకు చెందిన గురువులు పాల్గొని వారి సమస్యలన్నింటినీ వివరించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జే.నాగరాజు, కె.చారులత, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి చిన్నం కాలయ్య, ఫ్లూట్ సుబ్బు బి.నాగభూషణం గురువులు ఎన్ ముకుంద ఎన్ నారాయణ దాస్ చిన్నయ్య స్వామి, మణి, సుబ్రమణ్యం, ఉదయ్ కుమార్, వెంకటయ్య,రమణమ్మ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబు సాక్షాత్తూ శ్రీవారిని అడ్డం పెట్టుకున్నారు

విశాలాంధ్ర–తిరుపతి రూరల్: రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబు సాక్షాత్తూ శ్రీవారిని అడ్డం పెట్టుకున్నారని వైఎస్సార్సీపీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు. తిరుపతిలోని పద్మావతిపురం లోని భూమన నివాసంలో ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, వైఎస్ జగన్‌పై చంద్రబాబు విష ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.శ్రీవారి మహా ప్రసాదంపై చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. లడ్డూ ప్రసాదంపై ఆరోపణలు చేసి చంద్రబాబు తప్పు చేశారు. నీచ రాజకీయాలు చేసేందుకు కూడా చంద్రబాబు వెనుకాడ లేదు. సీబీఐ, సుప్రీంకోర్టు జడ్జితో విచారణకు సిద్ధమేనా?. శ్రీవారికి కళంకం అంటగడుతున్నారు. జగన్‌ను రాజకీయంగా అంతం చేసేందుకు చంద్రబాబు కుట్ర చేస్తున్నారు. అని కరుణాకర్‌రెడ్డి నిప్పులు చెరిగారు. లడ్డూ వ్యవహారంపై ప్రధాని కూడా స్పందించాలి. నీచమైన రాజకీయం కోసం ఆరోపణలు చేస్తే అంతా శ్రీవారే చూసుకుంటారు. చంద్రబాబు ఆరోపణలు నిజమైతే.. లడ్డూలో కల్తీ నెయ్యి కారకులు రక్తం కుక్కుకుని చనిపోవాలని దేవుడ్ని ప్రార్థిస్తున్నా. శకుని బతికుంటే చంద్రబాబును చూసి ఏడ్చేవారు. నెయ్యిలో వెజిటేబుల్ ఫ్యాట్ కలిసిందని గతంలో టీటీడీ ఈవో చెప్పలేదా?. చంద్రబాబు బెదిరించిన తర్వాత ఈవో మాట మార్చారు. శ్యామలరావు చంద్రబాబు ఉద్యోగి టీటీడీ ఈవో గా పనిచేయడం లేదని భూమన నిలదీశారు.

వృద్ధ దంపతులకు

బలిజ ఐక్యవేదిక ఆర్థిక చేయూత

విశాలాంధ్ర–నాయుడుపేట: నాయుడుపేట పట్టణం లో గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న బలిజ వృద్ధ దంపతులు చోపకట్ల జానకి రామయ్య, రాజేశ్వరమ్మ లకు ఆదివారం బలిజ ఐక్యవేదిక సభ్యులు దాతృత్వం చాటుకుంటూ 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఒక నెలకు సరిపడా సరుకులు కూరగాయలు, నూతన వస్త్రాలు, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నైనప్పగారి ఏవి కుమార్, ఆకుల కుబేర మణి, మనుబోలు. కోటేశ్వరరావు, నైనప్పగారి. వెంకటేశ్వర్లు, గిరి జయప్రకాష్, మసనం వి.మహేష్, చిగురాలకుల సురేంద్ర, రాగి శేషగిరి, మధిరి చిట్టిబాబు, గిండి రోహిణి కుమార్, గిండి బాలాజీ, శేషం దశరథ, ఎన్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి అండగా ఉంటా

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాశం

విశాలాంధ్ర–చిట్టమూరు: మండల కేంద్రంలోని గనపర్తి మార్కండేయ నాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆదివారం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గణపతి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ పాల్గొనగా అధికారులు టిడిపి నాయకులు ఈ సభను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మండల ఎంపీడీవో సాలేట్ మండలంలోని అన్ని శాఖల అధికారులను ఆయా శాఖల వారీగా పిలిచి కొత్త ప్రభుత్వం వచ్చిన 100 రోజులలో ఆయా శాఖల పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి నివేదికలు చదివి వినిపించారు.అనంతరం గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ పేదల వేసిన ఓట్లతో ఈనాడు నేను ఎమ్మెల్యేగా గెలిచానని ఉన్నత స్థాయి వర్గాలు బడా నాయకులు నన్ను ఎమ్మెల్యే ని చేయలేదని నేను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు పేదలకు సేవ చేసుకొని వారి రుణం తీర్చుకుంటానని ప్రతి పేదవాడు మీ సమస్యలపై అధికారుల వద్దకు వెళ్లి వారికి వివరించాలని వారు మీ సమస్యను పరిష్కరించనీ యెడల నాకు తెలియపరిస్తే ఆ సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని ఆయన అన్నారు.కొన్ని శాఖల అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు పనులు చేయకనే పనులు చేసినట్లు తప్పుడు నివేదికలు చూపుతున్నారని దీనివలన ప్రజా ప్రతినిధుల మైన మా మీద ప్రజలకు నమ్మకం పోతుందని చిట్టమూరు మండలంలో నేను ఎమ్మెల్యే అయిన తర్వాత ఇది మొట్టమొదటి సమావేశమని ఇంకొక సమావేశంలో ఎలాంటి తప్పుడు నివేదికలు సమర్పిస్తే అలాంటి వారినైన ఉపేక్షించేది లేదని అలాంటివారు ఇక్కడ ఉండడం కష్టం అనుకుంటే ఎలాగూ ప్రభుత్వం చేర్పులు మార్పులు చేస్తుంది ఇక్కడ నుంచి ట్రాన్స్ఫర్ అయి ఒక చోటికి పోవడం మంచిదని అధికారులు తప్పుడు నివేదికలు ఇవ్వకుండా ఇప్పటికైనా ప్రజలకు పనిచేయడం నేర్చుకోవాలని ఆయన అన్నారు.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే చెప్పిన మాటకు కట్టుబడి మా నాయకులు నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 4 వేలు రూపాయలు పించను దానికి తోడు ఎన్నికల నాడు మొదలుకొని నెలకు 1000 రూపాయలు వంతెన మూడు నెలల కలిపి మొత్తం 7000 రూపాయలు అందజేయడం జరిగిందని గతంలో జగన్మోహన్ రెడ్డి 3000 రూపాయలు పెన్షన్ ఇస్తానని వృద్ధులకు ఆశ పెట్టి విడతల వారీగా బిక్షం వేసినట్లు ఐదు సంవత్సరాలు పొడిగించుకుంటూ వచ్చారని ఇది జగన్మోహన్ రెడ్డి పనితీరు అని అదేవిధంగా దీపావళి నాటికి ఇచ్చిన హామీల ప్రకారం ఉచిత గ్యాస్ సిలిండర్ 18 సంవత్సరాల పైబడిన మహిళకు నెలకు 1500 రూపాయలు చొప్పున ఇవ్వటం జరుగుతుందని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈరోజు ప్రతి పేదవాడు పట్టణానికి వెళ్ళినప్పుడు ఐదు రూపాయలకే రుచికరమైన భోజనం తింటున్నారని ప్రభుత్వాన్ని పరిపాలించాలంటే మా నాయకుడి చంద్రబాబు నాయుడు లాగా అనుభవం అవసరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండల సభ్యులు మారం రెడ్డి జనార్ధన్ రెడ్డి,పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు యదన పత్తి రాజగోపాల్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి చిన్నారావు, కోగిలి సర్పంచ్ పోలయ్య,మైనార్టీ నాయకులు ఎస్కే రషీద్, హరికృష్ణ రెడ్డి, కాపులూరు చెంచురామయ్య, బందిల అంకయ్య,అరవపాలెం సర్పంచి రాజేష్ రెడ్డి, బందిల శ్రీనివాసులు, అధికారులు నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

గిన్నిస్ వరల్డ్ రికార్డు కోసం హైఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్

విశాలాంధ్ర-తొట్టంబేడు: గిన్నిస్ వరల్డ్ రికార్డు కోసం శ్రీకాళహస్తి పట్టణంలోని సత్యాస్ న్యూట్రిషన్ కేంద్రం వారు శనివారం హై ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులోని దర్శన్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఈ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సత్యాస్ న్యూట్రిషన్ కేంద్రం వారు గిన్నిస్ వరల్డ్ రికార్డు కోసం ప్రయత్నించడం అభినందనీయమన్నారు. ఈ హై ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ ఒకేసారి 96దేశాల్లో నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు. వీరి ప్రయత్నం ఫలించాలని చంద్రప్ప కోరుకున్నారు. కాగా సత్యాస్ న్యూట్రిషన్ కేంద్ర నిర్వాహకులు మాట్లాడుతూ... తమ సంస్థ శ్రీకాళహస్తితో పాటు ఆంధ్రప్రదేశ్ అంతటా ఎనిమిదన్నర ఏళ్లుగా సేవలు అందిస్తోందన్నారు. బరువు తగ్గడానికి, ఆరోగ్యకరమైన, సంతోషక రమైన- మెడిసిన్ లేని జీవితాన్ని గడపడానికి తమ సంస్థ సహాయ పడుతోందన్నారు. ప్రతిరోజూ శారీరక శ్రమతో పాటు శరీరానికి అవసరమైన వ్యక్తిగత పోషకాహారం అందచేస్తున్నామని వారు తెలిపారు. తమ మిషన్లో భాగంగా గిన్నిస్ వరల్డ్ రికార్డును బద్దలు కొట్టేందుకు ఈ ప్రయత్నం చేశామన్నారు. ఈ సంఘటన ఏకకాలంలో 96 దేశాల్లో జరిగిందన్నారు. ఈ సంఘటన మొత్తానికి సాక్షులుగా ఉన్నందుకు జ్యోతి రావు, రూపాదేవికి వారు కృతజ్ఞతలు తెలియచేశారు.

పోలీసుల నుండి మా కుటుంబానికి రక్షణ కల్పించండి

విశాలాంధ్ర-తిరుపతి: పూల వెంకటేష్పై పోలీసులు మరీ ముఖ్యంగా ఈస్ట్ డీఎస్పి వెంకట నారాయణ ఒత్తిడి మేరకు పెట్టిన గంజాయి కేసును వెంటనే ఉప సంహరించుకోవాలని.. దీనిపై తిరుపతి ఎస్పీ సమగ్ర విచారణ జరిపించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నదియా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పూల వెంకటేష్ భార్య మునెమ్మను వారి కుటుంబం వద్దకు వెళ్లి మహిళా సంఘం ప్రతినిధి బృందం పరామర్శించి ఆమెకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూల వెంకటేష్ గత ఐదు సంవత్సరాలకు ముందు లాటరీ టికెట్స్ అమ్ముతుండగా పోలీసులు కేసులు పెట్టి.. కౌన్సిలింగ్ ఇప్పించడం ద్వారా మారిన పూల వెంకటేష్ను ఇంటి వద్దకు వెళ్లి విచారణకు పిలిచి పాత లాటరీ టికెట్స్ ఇవ్వమని అమ్ముతున్నట్లు ఒప్పుకోమని ఒత్తిడి చేశారు. అందుకు అంగీకరించని వెంకటేష్ పై కోపంతో డిఎస్పీ ఉద్దేశపూర్వకంగా గంజాయి కేసు పెట్టడం చాలా దుర్మార్గమని, మారిన వ్యక్తులను ప్రోత్సహించాల్సింది పోయి అభినందించి సత్కరించాల్సింది పోయి దుర్మార్గంగా నా మాట వినలేదని నేను లాటరీ టికెట్లు అమ్ముతున్నానని కేసు పెట్టుకోమంటే పెట్టుకోకపోవడంతో ఆగ్రహించిన డిఎస్పి ఇలా వ్యవహరించడం చాలా సిగ్గుచేటని దీనిని మహిళా సమైక్య తీవ్రంగా ఖండిస్తున్నదని తిరుమల తిరుపతి ఎస్పీ ఈ ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించి డిఎస్పీపై తగు చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి ప్రమోషన్ కోసం ఇలాగే వ్యవహరించుట సరైంది కాదని వారు అన్నారు. వారి కుటుంబం సభ్యులు భయంతో ఉన్నారని నా భర్త పూల వెంకటేష్ పై పెట్టిన విధంగానే మా కుటుంబంలో ఇతర సభ్యులపై కూడా మా ఇంటి వద్దకు పోలీసులను పంపి ఇతర కేసులు ఏమైనా పెడతారేమో అన్న భయంతో వారు ఉన్నారని వారికి వారి కుటుంబానికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకోసం తిరుపతి ఎస్పీ స్పందించాలని ఈ విషయంలో జోక్యం చేసుకొని ఆ కుటుంబానికి అండగా ఉండాలి అని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య నాయకురాలు ప్రతినిధి బృందం నదియా మంజులమ్మ విజయమ్మ అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పి పిఎఫ్/ ఏపి జిఎల్ఐ ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి నందు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, తిరుపతి జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశం జరిగి నది. ముఖ్య అతిథిగా హాజరై కందిపాటి ధనంజయ నాయుడు మాట్లా డుతూ జెడ్పి పిఎఫ్/ ఏపి జిఎల్ఐ ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి అని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.జగన్నాథం మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే 30 శాతం ఐఆర్ను ప్రకటించాలని, సంఘం పటిష్టతకు అందరూ కంకణ బద్ధులై కలిసి మెలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు, జిల్లా అధ్యక్షుడు కే.రమేష్ బాబు మాట్లాడుతూ మండలాల పరిధిలోని విద్యారంగ సమస్యలను జిల్లా శాఖ దృష్టికి తీసుకు రావాలని కోరారు జిల్లా ఆర్థిక కార్యదర్శి కటారి మోహన్ రెడ్డి సంఘం ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, డివిజన్ కన్వీనర్లు, మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల హామీలన్నీ ఎన్డీఏ ప్రభుత్వం నెరవేరుస్తుంది

విశాలాంధ్ర-తిరుపతి: ఇది మంచి ప్రభుత్వమని ప్రజలు అంటున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఎన్డీఏ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన చెప్పారు. ఎస్టీవి నగర్ లోని శ్రీరాముని భజన మందిరం వద్ద జరిగిన ప్రజావేదికలో 12 నుంచి 17వ డివిజన్ వరకు గల ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు. సూపర్ సిక్స్ అమలుతో ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడం మొదలు పెట్టిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. రాష్ట్రాన్ని అప్పులకుప్పగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసి వెళ్ళినా ఒకటవ తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడమే కాకుండా పెన్షనర్లకు పెన్షన్ అందిస్తున్న ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ 17వేల మందితో మెగా డిఎస్సీని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లు ప్రకటించారని ఆయత చెప్పారు. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ ల నిర్మాణాల వేగంతానికి, పారిశ్రామిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం శుభపరిణామమని ఆయన చెప్పారు. ప్రభుత్వం చేసిన మంచి ప్రజలకు ఇది మంచి ప్రభుత్వంలో చెప్పడమే కాక వారి సమస్యలు విని పరిష్కరించిందేకు ప్రజావేదిక దోహదపడుతోందని ఆయన తెలిపారు. అనంతరం వందరోజుల్లో ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరిస్తూ కరపత్రాలను స్థానికులకు ఎమ్మెల్యే అందించడంతో పాటు ఇళ్లకు స్టిక్కర్స్ అతికించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సిఎంఎం కృష్ణవేణి, అర్బన్ తహాశిల్దార్ భాగ్యలక్ష్మి, మాజీ ఎంపి పనబాక లక్ష్మీ, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, పులుగోరు మురళీ, శ్రీధర్ వర్మ, ఎం. కృష్ణ యాదవ్, బిజి కృష్ణ యాదవ్, మహేష్ యాదవ్, పాటకం వెంకటేష్, ఆనంద్ యాదవ్, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, రమేష్, పవన్, బలరాం, ప్రభాకర్, బాబ్జీ,హరి, శీను, పోటుకూరి ఆనంద్, చెన్నారెడ్డి వెంకటేష్, పూస మాధవరావు, కేఎం కే లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-కార్వేటినగరం: చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం ముక్కారవాణి పల్లె ప్రాథమిక పాఠశా లలో ఆదివారం వైదేహి సూపర్ స్పెష లిస్ట్ హాస్పిటల్ వైట్ ఫీల్డ్ బెంగళూరు వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో 169 మంది వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 108 మంది బిపి, షుగర్ పరీక్షలు చేసుకున్నారు. వారందరికీ ఉచితంగా మాత్రలు టానిక్స్ పంపిణీ చేసినట్లు శామంతి సురేష్ రాయల్, కోఆర్డినేటర్ లోకేశ్వర్ తెలిపారు. వీరిలో షుగర్, ఎంట్రాలజి, న్యూరాలజీ వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్లాసిక్ సర్జరీ అవసరం ఉన్న వారికి వైద్య నిపుణులతో చికిత్స నిర్వహించ బడుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో బెంగళూరు వైద్యులు డాక్టర్ అనుజ, డాక్టర్ నిశాంత్, డాక్టర్ మోనిషా, డాక్టర్ జాహ్నవి, డాక్టర్ లిఖిత్, డాక్టర్ లలిత, వైద్య సిబ్బంది ప్రవీణ్ రాజ్, దర్శన్, సంకేష్, నాన బాలు, కార్యనిర్వాహకులు శామంతి సురేష్ రాయల్, రూపేష్, మహేష్, ప్రసాద్, బాలాజీ, తిరుమలయ్య, వెంకటేష్, చందు పాల్గొన్నారు.

వచ్చే నెల 6న చిత్తూరులో రాష్ట్రస్థాయి ముస్లిం ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర –చిత్తూరు: రాష్ట్రస్థాయి ముస్లిం ఆత్మీయ సమావేశాన్ని వచ్చే నెల ఆరో తేదీన చిత్తూరులో నిర్వహించనున్నట్టు ముస్లిం ఐక్యవేదిక ప్రతినిధులు సయ్యద్ జాఫర్, ఇస్మాయిల్ రషీద్, సయ్యద్ నూర్ లు తెలిపారు. ఆదివారం చిత్తూర్ ప్రెస్ క్లబ్ లో ఈ సమావేశానికి సంబంధించి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముస్లిం ఐక్యవేదిక ప్రతినిధులు మాట్లాడుతూ మూడు ముక్కలుగా ఉన్న ముస్లిం సమాజాన్ని ఒకటి చేస్తూ రాజకీయ పార్టీలకు అతీతంగా, ముస్లిం ఐక్యవేదిక పనిచేస్తుందని చెప్పారు. ప్రధానంగా ఈ ఆత్మీయ సమావేశంలో ముస్లింలకు రాజ్యాంగ హక్కుల సాధన సంక్షేమంలో సమానత్వం రాజ్యాధికారం, ముస్లిం సమస్యల పరిష్కారం, తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. వచ్చేనెల ఆరో తేదీన చిత్తూరులోని షాదీ మహల్లో ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముస్లిం పెద్దలు హాజరుకానున్నట్లు తెలిపారు, ఈ సమావేశంలో ముస్లిం ఐక్యవేదిక నేతలు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగి ఇంట్లో చోరీ

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు నగరంలోని గజానన కాలనీలో నివాసం ఉంటున్న ఓ బ్యాంకు ఉద్యోగి ఇంట్లో చోరీ జరిగింది. బాధితుల కథను మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పనిచేస్తున్న ఇర్ఫాన్ గజానన కాలనీలో నివాసం ఉంటున్నారు తన పెంట్ హౌస్ వెనుకవైపున ఓ ఇల్లు ఉంది. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం యధావిధిగా పెంట్ హౌస్ లో కుటుంబ సభ్యులతో ఇర్ఫాన్ ఉన్నారు ఇదే అదునిక భావించిన గుర్తు తెలియని వ్యక్తులు వెనుక వైపున ఉన్న ఇంటిలో చొరబడి బీరువాలో ఉన్న నాలుగు లక్షల విలువగల బంగారు నగలు ఐదు వేల రూపాయల నగదును తీసుకెళ్లారు ఇంట్లో నుంచి ఎవరో బయటకి వెళు న్నారని పక్కింటి పైన ఉన్న ఓ మహిళ ఇర్ఫాన్ కు తెలిపింది వెంటనే తన పెంటోస్ వెనుకవైపున ఉన్న ఇంట్లో వెళ్లి చూడగా బీరువా తలుపులు తెరిచి ఉండటం, లాకర్లో ఉన్న బంగారు నగలను తీసుకెళ్లినట్టు గుర్తించాడు. ఇంటిలో దొంగలు పడ్డారని భావించి చిత్తూరు వన్ టౌన్ పోలీసులకి బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించి క్లూస్ టీం ద్వారా వేలిముద్రలు సేకరించారు. స్థానికంగా ఉన్న వారే దొంగతనానికి పాల్పడి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు వన్టౌన్ సీఐ జయరామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

విశాలాంధ్ర-కుప్పం: వివాహానికి హాజరై నూతన వధూవరును తస్లీమా నస్రీన్ తాజ్, షేక్ రిశ్వాన్ అలీ లను తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆశీర్వదించారు. పలమనేరులో ఎంబిఎస్ ఫంక్షన్ హాల్లో వివాహ కార్యక్రమానికి ముఖ్య ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాస్, మాజీ ఏఎంసి చైర్మన్ సత్యేంద్ర శేఖర్, కౌన్సిలర్లు జిమ్ దాము, జాకీర్, మాజీ ఎంపిటిసి ఉమాపతి, టీడీపీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనసూయ, టిడిపి నేతలు బాలు తదితరులు పాల్గొన్నారు.

పెంగరుగుంటలో 'ఇది మంచి ప్రభుత్వం'

విశాలాంధ్ర - పలమనేరు: మండలంలోని పెంగరగుంట పంచాయతీ కేంద్రంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆదివారం పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన ప్రగతిపై వివరించారు. అదేవిధంగా పలమనేరు నియోజకవర్గంలో చేపట్టిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలపై తెలియజేశారు. పలమనేరు మండలంలోని ముసలమడుగు వద్ద రూ.18 కోట్లతో కుంకి ఏనుగుల టూరిజం హబ్ ఏర్పాటు మరియు నియోజకవర్గ కేంద్రంలో రూ.200 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, సర్పంచ్ భువనేశ్వరి నక్షత్రయ్య, పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్,నాయకులు బాలాజీ నాయుడు, మల్లీశ్వర్ రెడ్డి,రామచంద్ర నాయుడు, వెంకట ముని రెడ్డి, సెల్వరాజ్, రామ్మూర్తి నాయుడు, హేమ గిరి, రామచంద్ర, అమరనాథరెడ్డి, స్వతంత్రబాబు, పెద్దబ్బ, హరిలతో పాటు మండల శాఖా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గాండ్లకుల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు అభినందనలు

విశాలాంధ్ర-గంగవరం: గాండ్ల కులస్థులలో ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు పొంది అవార్డులు, పురస్కారాలు అందుకున్న వారందరికీ ఏజిటియూపిఎస్ఎస్ తరఫున ప్రత్యేక ధన్యవాదములు అని.. గాండ్ల ఉద్యోగుల, ఉపాధ్యాయులను బలోపేతం చేసుకోవడం ఉద్యోగులందరి భాధ్యత అని రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరి కృష్ణ, గౌరవ అధ్యక్షులు రెడ్డి రమేష్, కోశాధికారి అర్కాట్ హేమాద్రి లు తెలిపారు. చిత్తూరు నగరం జై - హింద్ పాఠశాలలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల సంబరాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైపై విధంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎజిటియుపిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు ఏ.ఆర్.కుమార్, ప్రధాన కార్యదర్శి మోహన్ చెట్టి, కోశాధికారి బాలసుబ్రమణ్యంలు మాట్లాడుతూ.... గాండ్ల కులస్తుల ఐక్యత, పటిష్టం చేసుకోవడం చాలా అవసరమని అన్నారు. చిత్తూరు జిల్లాలో గాండ్ల ఉద్యోగులని ఏకం చేసి ఉద్యోగుల సంక్షేమానికి సంఘం చేయూతగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయినిలుగా ఆర్.రమ (పలమనేరు) వి.ఎస్.నందిని (చిత్తూరు) కె.భాగ్య లక్ష్మి (జి.డీ.నెల్లూరు), ఉత్తమ ఉపాధ్యాయులుగా వి.నారాయణ మూర్తి(కుప్పం) వి.లక్ష్మీపతి (జి.డీ.నెల్లూరు) మంజు నాథ్(పుంగనూరు)లకు మొమెంటో, ప్రశంసా పత్రాలు, దూషాలువలతో సత్కరించారు. ఇంకనూ కుల ఉద్యోగుల పెద్దలు కాణిపాకం ఏకాంబరం, అవార్డు గ్రహీతలు, ఉద్యోగులు, ఉపాధ్యాయినిలు అధిక సంఖ్యలో పాల్గొని సంఘం అభివృద్ధికి అనేక సూచనలు, సలహాలు ఇచ్చారు.

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటం

విశాలాంధ్ర-తిరుపతి: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఏపీటిఎఫ్ 80 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యా వైజ్ఞానిక మహాసభ ఆదివారం బాబు జగ్జీవన్ రావు భవన్ తిరుపతిలో జిల్లా అధ్యక్షుడు రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ మాట్లాడుతూ మెరుగైన విద్యా వ్యవస్థ బలోపేతం కావడానికి వేదికగా విద్యా వైజ్ఞానిక మహాసభలు ఎంతగానో ఉపయోగపడ తాయని అన్నారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకుని పోవడానికి కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై సంఘపక్షాన తెలియజేస్తే నా పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు.

మహతిలో ఘనంగా సిటీ ఛాంబర్ ఉగాది పురస్కారాలు

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో 1170వ కార్యక్రమం" ఉగాది పురస్కార కార్యక్రమం" స్థానిక మహతి ఆడిటోరియంలో ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు, ఎమ్.ఎల్.సి. డా. సిఫాయి సుబ్రహ్మణ్యం, దేవస్థానం మాజీ పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్, ఎమ్.ఎల్.సి. డా. సిఫాయి సుబ్రహ్మణ్యం, తిరుపతి మాజీ శాసనసభ సభ్యులు ఏ.మోహన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సంఘసేవకులు, వైద్యులు, నాటక రంగ ప్రముఖులు, క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలు అయిన డి.రామకృష్ణ, కె.బి. రాంగోపాల్, కొత్తపల్లి మునిరత్నంలకు జీవిత సాఫల్య పురస్కారం, డా.ఏ.బాల సుబ్రమణ్యం, సాయిబాబు, డా.రామకృష్ణ మూర్తి, డా.బీ.మమత, డాక్టర్ ఎం.ఉమా ముద్దుబాల, పద్మావతి, ఖాదర్ వల్లి లకు ఉగాది పురస్కారం, జనార్దన్, కుమారి మారియా తనీమ్, కుమారి మాధురి కావ్యశీలకు ప్రత్యేక పురస్కారం అందచేయడం జరిగినది.ఈ సందర్భంగా తిరుపతి స్థానిక శాసనసభ్యులు ఆరణీ శ్రీనివాసులుమాట్లాడుతూ మాట్లాడుతూ కోవిడ్ లాక్డౌన్ కాలంలో వలస కార్మికులకు మరియు అనాధ పశువులకు సిటీ ఛాంబర్ అండగా నిలబడి చేసిన కార్యక్రమాలు స్వచ్ఛంద సంస్థలకు ఆదర్శమని, సంస్థను ఏర్పాటుచేసిన నాటి నుండి నేటివరకు సుమారు 1170 కార్యక్రమాలు నిర్వహించిన సిటీ ఛాంబర్ వ్యవస్థాపకులు ఆయుబుఖాన్ మరియు షణ్ముగం యాదవ్ లను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని, ఢిల్లీ నుండి గల్లీ దాకా వివిధ రంగాలలో విశిష్ట సేవలు చేసిన వారిని గుర్తించి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా గత 25 సంవత్సరాలుగా ఉగాది పురస్కారాలు అందిస్తున్న తిరుపతి సిటీ ఛాంబర్ సేవా కార్యక్రమాలలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్లో స్థానం పొందాలని కోరుకుంటానని, సన్మాన గ్రహీతలందరిని అభినందిస్తున్నానని, సిటీ ఛాంబర్ కు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు.ఎమ్.ఎల్.సి. డా. సిఫాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా సిటీ ఛాంబర్ వారి ప్రతి కార్యక్రమంలో పాల్గొనానని, సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో నేడు 1170వ కార్యక్రమానికి ఒక ఎమ్.ఎల్.సి. హోదాలో ముఖ్య అతిథిగా పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని, ఒక వైద్యునిగా సుమారు 200 పైగా వైద్య శిబిరాలను సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో నిర్వహించానని, సిటీ ఛాంబర్ ఉగాది పురస్కారానికి జాతీయ స్థాయిలో ఒక గుర్తింపు ఉన్నదని, వారి భవిష్యత్ కార్యక్రమాలలో కూడా ఒక సభ్యునిగా పాల్గొంటానని తెలియచేశారు.దేవస్థానం మాజీ పాలక మండలి సభ్యులు పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్ గారు మాట్లాడుతూ తిరుపతి సిటీ ఛాంబర్ వారు జాతీయ స్థాయిలోని మహామహులను గుర్తించి వారిని తిరుపతికి రప్పించి వారికి ఉగాది పురస్కారం అందించినందుకు తిరుపతివాసిగా సిటీ ఛాంబర్ వారికి రుణపడి ఉన్నానని అన్నారు. తిరుపతి మాజీ శాసన సభ్యులు మోహన్ మాట్లాడుతూ ఉగాది పురస్కార గ్రహీతలను తిరుపతి సిటీ ఛాంబర్ వారు ఎంచుకున్న విధానం నభూతో నభవిష్యత్ అనే విధంగా ఉన్నదని, ఇటువంటి సన్మాన గ్రహీతలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తారని తెలియచేశారు. సిటీ ఛాంబర్ అధ్యక్ష కార్యదర్శులు ఆయుబుఖాన్, షణ్ముగం యాదవ్, కార్యక్రమ చైర్మన్ కె.ఎస్.వాసు అవార్డు గ్రహీతలను సభకు పరిచయం చేసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సిటీ ఛాంబర్ ఉపాధ్యక్షులు ప్రో. స్టాన్లీ జయకుమార్, డా.కరుణానిధి, స్వరాజ్య లక్ష్మీ, వేణు, తదితరులు పాల్గొన్నారు.

దీక్ష చేపట్టిన జనసేన నేతలు

విశాలాంధ్ర-చిత్తూరు: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా చిత్తూరు నియోజకవర్గానికి చెందిన జనసేన నేతలు, శ్రీ వెంకటేశ్వర స్వామి దీక్షను చేపట్టారు. గుంటూరు జిల్లా నంబూరులోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో 11 రోజులపాటు దీక్షపుచ్చుకున్న పవన్ కళ్యాణ్కు మద్దతుగా చిత్తూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి 11 రోజులదీక్షను జనసేన నేతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు యశ్వంత్ దయారామ్ తదితరులు పాల్గొన్నారు.

పీఎంఈజీపిని సద్వినియోగం చేసుకోండి: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-చిత్తూరు: ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం(పీఎంఈజీపిని) అర్హులైన వారు సద్వినియోగం చేసు కోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26 న ఈ పథకము నకు సంబంధించి జిల్లా స్థాయి లో అవగాహన కార్యక్రమ నిర్వహణ డిఆర్డిఏ సమావేశపు మందిరం నందు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సు నందు ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం ద్వారా లబ్ధి పొందేందుకు దరఖాస్తు విధానం, సబ్సిడీ, అర్హత గల యూనిట్ల వివరాలు సంబంధింత అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలనుకునే వారు ఆసక్తి వున్న వారు అవగాహన సదస్సులో పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకోగలరని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.మరిన్ని వివరముల కోసం ఏపీ ఖాదీ గ్రామీణ పరిశ్రమల మండలి కొంగారెడ్డి పల్లి చిత్తూరు నందు ఆఫీసు నందు సంప్రదించగలరు. సమగ్ర వివరాల కోసం 9440814613, 9849612989 ఈ సెల్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఇది మన అందరి మంచి ప్రభుత్వం: చల్లా బాబు

విశాలాంధ్ర-చౌడేపల్లి: రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనలో ప్రజలు మెచ్చిన ప్రభుత్వమని పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిపాలన భవన సముదాయంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ గడచిన మూడు నెలల క్రితం ప్రజలందరూ ఆలోచన చేసి పరిపాలన దక్షత గల నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేశారన్నారు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు వంద రోజుల్లోనే కుటుంబ ప్రభుత్వం ప్రజా ఆదరణ పొందింద న్నారు. దేశంలోనే ఎక్కడాలేని విధంగా విజయవాడకు వరదలు వచ్చాయని విపత్తర పరిస్థితుల్లో 75 ఏళ్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొమ్మిది రోజుల్లోనూ విజయవాడలో ఉండి వరదను సైతం లెక్కచేయకుండా నీళ్లలో తిరుగుతూ అందరి బాధలను తీర్చారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అరాచకాలు అభివృద్ధి కుంటుపడుతున్న సమయంలో ప్రజలందరూ సరైన నాయకుడు నారా చంద్రబాబు నాయుడును ఎన్నుకోవడం శుభ పరిణామం అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆమేరకు పథకాలు ప్రవేశపెడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో కేవలం రూ 5లకే అన్న క్యాంటీన్ల ద్వారా పేదవాడి కడుపు నింపుతున్న సత్యాన్ని అందరూ గ్రహించారన్నారు. విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి రూ 500 కోట్లు విరాళాలు అందయంటే ఆయనపై అందరికీ ఉన్న నమ్మకం ఎలాంటిదో అర్థమవుతుందన్నారు అవ్వ తాతలకు రూ 3వేల నుంచి రూ 4వేలకు పెంచి ప్రతి నెల మొదటి తారీకునే అందించే ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారన్నారు రాగల సంవత్సరంలోపు అన్ని పథకాలు అమలు చేసి ప్రజారంజక పాలన అందిస్తామని అన్నారు. అనంతరం హౌటామి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గురించి వివరించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్రెడ్డి యువనేత మాదిరాజు ప్రదీప్రాజు తెలుగుదేశం పార్టీ నాయకులు సుదర్శన్రాజు లక్ష్మీపతి రాజు శ్రీధర్ రాజు గిరిరాజు ఆవుల రామచంద్రయ్య పవన్ కుమార్ పంజాని పల్లి బాబునాయుడు జంపాల శ్రీనివాసులు నాయుడు విజయభాస్కర్ రెడ్డి ఆదినారాయణ పరమేష్ గిరి తహసిల్దార్ హనుమంతు నాయక్ ఎంపీడీవో కృష్ణవేణి ఐకెపి ఏపిఎం నరోత్తమ రెడ్డి మండలం లోని టిడిపి నాయకులు కార్యకర్తలు ఐకెపి మహిళలు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకి ముఖ్యమంత్రికి ఆహ్వానం

విశాలాంధ్ర - తిరుమల: తిరుమలలో అక్టోబర్ 4 నుండి 12వ తేదీ వరకు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టీటీడీ ఈవో జె. శ్యామలరావు, అదనపు ఈవో సి హెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఆహ్వానించారు.ఆదివారం ఉదయం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి వచ్చిన టీటీడీ ఈవో, అదనపు ఈవో ఆయనకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందించారు.ఈ సందర్భంగా శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులలో ఒకరైన శ్రీ వేణుగోపాల దీక్షితులు, వేదపండితులు గౌరవ ముఖ్యమంత్రికి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆయనకు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందించారు.

ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి బ్రాంచి ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. 18వ సర్వసభ్య సమావేశం మహేష్ కళ్యాణ్ సదన్ నందు ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశం నందు పలు విషయాలు మీద చర్చలు జరిపి. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ ప్రెసిడెంట్ గా ఎస్.నారాయణస్వామి, సెక్రటరీగా యాచమనేని బాబురావు, ట్రెజరర్ గా కూనాటి ఈశ్వర్‌ను ఎన్నుకున్నారు. యూనియన్ ప్రెసిడెంట్ నారాయణస్వామి మాట్లాడుతూ ఇన్సూరెన్స్ ఏజెంట్లకు జరుగుతున్న పలుమార్పుల మీద ఈ కార్యవర్గం ఏజెంట్స్ సమస్యలను ముందుండి నడిపిస్తుందని, ఏజెంట్స్ కొరకు తమ వంతు కృషి చేస్తూ ఏజెంట్లకు మంచి అభ్యుదయాన్ని కలిగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు డి. శ్రీమన్నారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఎస్. రామచంద్రారెడ్డి, జాయింట్ సెక్రెటరీ డి. ఈశ్వరరెడ్డి, ఎం. మణి, ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎస్. గోవింద్ రెడ్డి పి. రాంబాబు, పి. ఉమాదేవి మహిళ ప్రెసిడెంట్ కె. మాధవి, సెక్రటరీ పి. అమృత, ఉమెన్స్ అడ్వైజర్ మల్లీశ్వరి, అడ్వైజర్స్ కమిటీ నుండి పి.ఎం. చంద్ర, ఉమాదేవి కె.వి.రెడ్డి, కె.వి కృష్ణయ్య కే. శ్రీనివాసులురెడ్డి, పి. రాధాకృష్ణ జె. శ్రీనివాసులు, మరియు శ్రీకాళహస్తి బ్రాంచ్ ఏజెంట్లు పాల్గొని ఈ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోనల్ ప్రెసిడెంట్ కె. వేణుగోపాల్ రెడ్డి, డివిజనల్ ప్రెసిడెంట్ వి.వి. సుబ్బారావు, డివిజనల్ సెక్రెటరీ జి. సతీష్ బాబు, మరియు వివిధ బ్రాంచ్ నుండి లియాఫీ నాయకులు పాల్గొన్నారు.

బి సి హాస్టల్లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : కేంద్ర ప్రభుత్వం చే జారీ చేయబడిన స్వచ్ఛత హి- సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలో వసతి గృహ అధికారి సింగమాల రామయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఎస్ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు జరిగే స్వచ్ఛతా హి సేవాకార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించడం మన బాధ్యత అన్నారు వసతి గృహంలో ఉన్న మరుగుదొడ్లు, వంటగది, స్నానపు గదులు, శుభ్రంగా ఉంచుకోవాలి ఆరోగ్యంగా ఉండాలి, మానవ మనుగడ కోసం ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలు ప్లాస్టిక్ నివారణ పై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల , ప్లాస్టిక్ కాల్చడం వల్ల వచ్చే వ్యాధులను గురించి అవగాహన కల్పించారు, నీటి నిల్వలలో ఉండే దోమల వల్ల సంక్రమించే వ్యాధుల పై అవగాహన కల్పించారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమం ద్వారానే సాధ్యం అవుతుంది అన్నారు

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: వరదయ్యపాలెం మండలంలోని అవంతి లెదర్స్ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ దనేకుల వాసుదేవరావు ఆధ్వర్యంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి వైద్యాశాల వారి సౌజన్యంతో ఆదివారం అవంతి లెదర్స్ పరిశ్రమలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మొత్తం 147 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 24 మందికి కంటి సంబంధిత (చుక్కలు) ఆపరేషన్ చేయాలని నిర్ధారించారు.వైద్య శిబిరం అనంతరం ఆపరేషన్ అవసరం అయిన వారిని తిరుపతి వెంకటేశ్వర అరవింద కంటి వైద్యాశాలకి పంపుతున్నట్లు అవంతి లెదర్స్ పరిశ్రమ జనరల్ మేనేజర్ నార్ల లీల కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర అరవింద్ కంటి వైద్యాశాల డాక్టర్ భవ్య, వారి సిబ్బంది,అవంతి సిబ్బంది వేంకటేశ్వర రావు పాల్గొన్నారు.

సత్యవేడులో రూటు మార్చిన కంకర టిప్పర్లు

సరిహద్దు తమిళనాడు ఎస్సై స్ట్రిట్ తో బెంబేలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మీదుగా పరుగులు తీసుకున్న కంకర టిప్పర్లు సరిహద్దులు దాటే విషయంలో రూట్ మార్చుకున్నారు.ఇన్నాళ్లు మండలంలోని సమర్థ కండ్రిగ క్వారీల నుంచి కంకర లోడుతో బయలుదేరిన ట్రిప్పర్లు చిన్నపాండూరు వయా సత్యవేడు మీదుగా చెన్నై మార్గంలో ఆంధ్ర సరిహద్దును దాటి తమిళనాడులోకి ప్రవేశిస్తుంది. అయితే ఇటీవల సరిహద్దు తమిళనాడు మాదర్ పాకం ఎస్ఐగా సురేష్ బాధ్యతలు స్వీకరించారు.ఆర్కే పేట పోలీస్ స్టేషన్ నుంచి సురేష్ బదిలీపై ఇక్కడికి వచ్చారు.దీంతో ఎస్సై సురేష్ అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టిస్తున్నారు.చట్టం ముందు అందరూ సమానమే.నా డ్యూటీ నాది. సిఫార్సులు వద్దు.తప్పు చేస్తే తప్పదు శిక్ష అనే భావనతో ఆ ఎస్ఐ పనిచేస్తూ సామాన్య ప్రజల వద్ద మన్ననలు పొందుతున్నారు. కొన్ని రోజులు స్టేషన్ పరిధి అన్ని గ్రామాలను ఆయన ప్రాథమికంగా చుట్టేశారు.తన విధి నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించడం మొదలుపెట్టేశారు.ఏదైనా సరే చట్ట ప్రకారం సాగాల్సిందేనంటూ సత్యవేడు మండలం చమర్త కండ్రిగ, పీవీపురం ప్రాంతాల నుంచి అధిక టన్నేజీలతో వచ్చే కంకర లారీలనుఆపేశారు. కొన్నింటికి అపరాధంవిధించారు.ఈ విషయాల్లో చూసి చూడనట్లు వెళ్లాలని ఎస్ఐ సురేష్కు కొందరు సూచించారు అదంతా జాంతానై.చట్టం అందరికీ ఒక్కటే..అంటూ హితబోధ చేసిన వారికి ఉద్బోధ చేశాడు.చట్ట విరుద్ధంగా ఓవర్ లోడింగ్తో పెద్ద పెద్ద లారీలు మాదరపాకంలోపలికి వస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.ఈ నేపథ్యంలో గత రెండు వారాలుగా కంకర లారీలన్నీ రూటు మార్చి ఊతుకోట మీదుగా పరుగులు పెడుతున్నాయి మాదరపాకం పోలీస్ స్టేషన్ పరిధిలో గస్తీ ఎప్పుడు లేని విధంగా ఉందని స్థానికులు చెబుతున్నారు.ఇక అక్కడ మద్యం షాపులు కూడా ప్రభుత్వం నిర్ణయించిన వేళలోనే నడుపుతున్నారు.షాపు నిర్వాహణ విషయాల్లో తేడాలు వస్తే ఎస్సైసురేష్ తనదైన శైలిలో పని పెడుతున్నారు.స్టేషన్కు వచ్చే బాధితులకు సత్వరం న్యాయం చేయడంలో ఆయన ముందున్నారని మాదరపాకం వాసులు చెబుతున్నారు.ఎస్ఐ సురేష్ స్టేషన్లో ఉన్నారనే సమాచారం తెలిస్తే.మాదర పాకం రోడ్లు ఖాళీగా దర్శనమిస్తాయి. ట్రాఫిక్ రద్దీ ఉండదనే చెప్పాలి. స్టేషన్లోనే కూర్చుని కేసుల రాజీ చేయడం కొందరి వంతైతే.ఈ ఎస్ఐ మాత్రం ఫిర్యాదు ఇచ్చిన అరగంటలోనే నేరం జరిగిన సంఘటన ప్రాంతానికి వెళ్లి వివరాలు ఆరా తీసిన్యాయం చేస్తున్నారు. ఫిర్యాదులో తప్పుడు సమాచారం ఇస్తే. మంచిగా ఆయన కౌన్సిలింగ్ చేసి పంపుతున్నారు మళ్లీ తప్పుడు ఫిర్యాదు ఇచ్చినట్లయితే.ఒక అడుగు ముందుకు వేసి చట్ట ప్రకారం కేసు నమోదు చేస్తున్నారు నిక్కచ్చిగా పనిచేసే ఈఎస్ఐకు అప్పుడే పలు రకాల ఫోన్ కాల్స్ కూడా వచ్చాయని సమాచారం నేనింతే. వీలైతే మీరు బదిలీ చేసుకోండి. నేను మాత్రం చట్టప్రకారం నడుచుకుంటా అని తేల్చి చెప్పిన ఎస్సై సురేష్ వంటి ఆదర్శులు ప్రస్తుత పరిస్థితుల్లో అరుదనే చెప్పాలి.ఇక్కడే రెండేళ్ల పాటు పనిచేయాలని అక్కడ స్థానికులు కోరుకుంటున్నారు

లడ్డూ ప్రసాదంలో నాసిరకం నెయ్యి వాడిన

వైసిపి నాయకులు, అధికారులపై చర్యలు తీసుకోవాలి

గోవిందనామాలతో టిడిపి నాయకులు, భక్తులు నిరసన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : నియోజకవర్గంలోని ఏర్పేడు మండల కేంద్రంనందు ఆలయ ప్రాంగణంలో తిరుమల వైకుంఠనాథుని నాసిరకం నెయ్యితో ప్రసాదాలను తయారుచేసిన గత వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పై తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, భక్తులు ఆదివారం నిరసన తెలిపారు. టిడిపి నాయకులు ఆలయం ముందు వెంకటేశ్వర స్వామి చిత్రపటం పెట్టి చెవులో పూలు పెట్టుకొని చేతుల్లో గంట పట్టి గంట కొడుతూ మూడు నామాలు తీసుకొని గోవిందుడు కే పంగనామాలు తీశారని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రపంచ స్థాయిలో హిందువుల ఆరాధ్య దైవం మైనటువంటి తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రసాదాలను 2019 నుండి 24 వరకు అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి సైకో మనస్తత్వంతో రివర్స్ ట్రెండింగ్ పేరుతో కమిషన్ కక్కుర్తి పడి నాసిరకం నెయ్యి 320 రూపాయలకు కొనుగోలు చేస్తూ అపవిత్రం అయిన నెయ్యిని ప్రసాదాలలో వినియోగించి తిరుమల పవిత్రతను ప్రపంచ లో ఉన్నటువంటి హిందువుల మనోభావాల్ని కాల రాసినటువంటి హిందూ ధర్మాన్ని మంట గెలిపినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. అప్పటి చైర్మన్గా ఉన్న వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి అప్పటి అడిషనల్ ఇఓగా ఉన్న ధర్మారెడ్డి ల ఆధ్వర్యంలో ఈ నీచమైన పని పూనుకోవడం బాధాకరం అన్నారు. ఈరోజు జగన్మోహన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి లు, సుబ్బారెడ్డిలు పత్రికలతో మీడియాతో మాట్లాడుతూ అక్కడ ఎలాంటి పొరపాటు జరగలేదని చెబుతా ఉంటే అదేవిధంగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు పై అవాకులు చవాకులు పేలుతూ ఉండడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చంద్రబాబునాయుడు వెంకటేశ్వర స్వామి మీద దైవభక్తి ఉన్నటువంటి ప్రజల మీద విశ్వాసం ఉన్న నాయకుడని చంద్రబాబు నాయుడు గురించి తప్పుగా మాట్లాడితే మిమ్మల్ని చరిత్ర క్షమించదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవా రెడ్డి తోపాటు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, పార్లమెంటు బిసి ఉపాధ్యక్షులు రాచేటి సుబ్రహ్మణ్యం, పార్లమెంటు ఎస్సీ అధికార ప్రతినిధి కేకే రమణ, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మునయ్య, మండల పార్టీ నాయకులు నరసింహానాయుడు, నిరంజన్, బొమ్మినేట్ రమణ, మునేంద్ర యాదవ్, శ్రీనివాస్ యాదవ్, బాలాజీ యాదవ్, గోల్డ్ మాన్ చౌదరి, హరి, తదితరులు పెద్ద ఎత్తుననిరసన వ్యక్తం చేశారు.

కల్తీ నెయ్యి పాత్రదారులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - చంద్రగిరి: ఏడుకొండల శ్రీ వెంకటేశ్వర స్వామి కి వాడే కల్తీ నెయ్యి పాత్రధారులను కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ శాఖ మాజీ చైర్మన్ ఈశ్వరవాక శివ కోటీశ్వర రెడ్డి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఏడుకొండల స్వామికే ఎసురు పెట్టి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పూజల సమయంలో దీపం సమర్పనకు, నైవేద్యాల, లడ్డు ప్రసాదాల తయారీకి జంతువుల కొవ్వుతో కూడిన కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు తెలుసుకొని ల్యాబ్ టెస్టింగ్లకు పంపిన తర్వాత ఇది నిజమే అని నిర్ధారించుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దోషులను కఠినంగా శిక్షించాలని దీనికి కారకులైన ఎంతటి వారికైనా శిక్ష పడాలనే ధ్యేయంతో ఉన్నారు. ఇటువంటి సందర్భంలో వైకాపా నాయకులు ఎదురు దాడికి దిగటం శోచనీయమన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి తో పెట్టుకున్న నాయకులు కాలగర్భంలో కలిసిపోక తప్పదని అయిన తెలిపారు. కల్తీ నెయ్యి కి సంబంధించి వై వి సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, కరుణాకర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి లు పాత్ర ఉన్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నట్లు పేర్కొన్నారు. తుమ్మలగుంట తిరుపతి దేవస్థానం (టిటిడి) పేరిట విదేశ భక్తుల నుంచి పెద్ద మొత్తంలో చెక్కులను సేకరించారని ఆరోపించారు. అంతేకాక వేలాది దర్శన టికెట్లను అడ్డగోలుగా విక్రయించి సొమ్ము చేసుకున్నారని దుయ్యబట్టారు. స్వామి వారి సన్నిధిలో ఎన్నో అపవిత్ర కార్యక్రమాలకు గత ప్రభుత్వం తెరతీసిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్తీ నెయ్యి నివేదికను బెబితే వైసిపి నాయకులు భుజాలు తడుముకోవటం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో స్థానిక ఎన్నికల సమయంలో రేషన్ బియ్యం పంపిణీ వాహనాలలో లక్షల లడ్డులను చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గ్రామాలకు తరలించి నడివీధిలో ఉంచి ప్రమాణాలు చేయిస్తూ లడ్డను పంపిణీ చేయించడం ఎంతో బాధాకరమన్నారు. అలాంటి దురాగతానికి ఒడిగట్టిన వారే ఈ కల్తీలో కూడా ప్రముఖ పాత్రధారులని ఆరోపించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఇప్పటికే వారందరిని ఓటమిపాలు చేసి శిక్ష విధించినట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం లో బోర్డు మెంబర్లు గా ఉండేది వారి బంధువులకు దర్శనాలు చేయించుకొనేందుకు కాదు, స్వామి పై భక్తి భావం కలిగి తిరుమల పవిత్రతను కాపాడేందుకు కృషి చేయాలన్నారు. కల్తీ నెయ్యి గురించి పలు ఆసక్తికర విషయాలను పేర్కొన్నారు. స్వామి భక్తులంతా ఏకమై తిరుమల పవిత్రతను కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు.

లడ్డు కల్తీలో సూత్రధారుల్ని శిక్షించాలి

టిడిపి సీనియర్ నాయకులు ఆముదాల శ్రీహరి డిమాండ్

విశాలాంధ్ర - తిరుమల: శ్రీవారి పవిత్రమైన లడ్డు ప్రసాదంలో కల్తీకి పాల్పడిన వారిని ప్రధాని మోడీ ద్వారా సిబిఐ చే విచారణ జరిపించి నిందితుల్ని శిక్షించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీహరి డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్‌క్లబ్ లో ఆదివారం మీడియా ముందు వెంకట్ రెడ్డితో కలిసి శ్రీహరి మాట్లాడుతూ తాను నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి నడిచిన వాడినని గతాన్ని గుర్తు చేశారు. టీటీడీ ఈవోగా అన్నారావు పాలన నుంచి తాను అందరి ఈవోల పాలనను చూశానని గతాన్ని గుర్తు చేశారు. గత వైసిపి పాలనలో అంత నిక్కష్టమైన ఈవో, చైర్మన్‌లను తాను ఇంతవరకు చూడలేదని దుయ్యబట్టారు. లడ్డు కల్తీలో వైసిపి వారే ప్రధములని వారికి బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రత్యేక ప్రతిభావంతులకు హెల్పింగ్‌హాండ్ చేయూత

సంస్థ సభ్యులుచే డిఎస్పి నరసింహమూర్తికి ఘన సత్కారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తిలోని హెల్పింగ్ హాండ్ సంస్థ అధినేత మునిర్ భాష ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతులకు 154 వ నెల సేవా కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ కాళ హస్తి డిఎస్పి కె .నరసింహమూర్తి, తెలుగు దేశం మైనారిటీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి షాకీర్ అలీ. పాల్గొని ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం హెల్పింగ్ హాండ్ సంస్థ సభ్యులు డిఎస్పి కె. నరసింహమూర్తిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం డిఎస్పీ కె నరసింహమూర్తి, తెలుగుదేశం మైనారిటీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి షాకీర్ అలీ. మాట్లాడుతూ గత 154 నెలలుగా హెల్పింగ్ హాండ్ సంస్థ అధినేత మునీర్ భాష, సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందించారు. సహాయం చేసే ప్రతి ఒక్కడు దేవుడితో సమానమని, అంతటి మహోన్నత వ్యక్తి హెల్పింగ్ హాండ్ సంస్థ అధినేత మునీర్ భాష అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజేశ్వరరావు, గరికిపాటి రమేష్, కంఠ ఉదయ్, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు బాబా ఫరీద్, హరి నాయుడు, ఢిల్లీ కుమార్, టిడిపి రాష్ట్ర మైనార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి షాకీర్ అలీ, పట్టణమైనార్టీ యువ నేత షఫీ, హెల్పింగ్ హాండ్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

జాతర ఆహ్వాన పత్రికను విడుదల చేసిన కురుగొండ్ల

విశాలాంధ్ర - వెంకటగిరి : ఈ నెల 25 మరియు 26వ తేదీలలో జరగబోయే వెంకటగిరి పోలేరమ్మ అమ్మవారి జాతర వైభవాన్ని చాటుతూ ఎన్.వి.ఆర్ చారిటబుల్ సొసైటీ వారు గత 17 సంవత్సరాల నుండి జాతర ఆహ్వాన పత్రికను విడుదల చేయడం జరుగుతుంది.అలాగే ఈ 2024న కూడా గాను శ్రీపోలేరమ్మ అమ్మవారి జాతర శుభాకాంక్షలు తెలుపుతూ ఆహ్వాన పత్రికను వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మరియు ఎన్.వి.ఆర్ చారిటబుల్ సొసైటీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ నక్కా వెంకటేశ్వరరావు విడుదల చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో భాగంగా లక్ష్మనేని కోటేశ్వరరావు, గొల్లగుంట మురళి, శివ కోటా రెడ్డి, కసరు రామయ్య, కసరు వెంకటసుబ్బయ్య,12వ వార్డ్ కౌన్సిలర్ గోపాలకృష్ణయ్య, వెంకటరత్నం రాజు, మల్లీ రెడ్డి, చింత గింజల సుబ్రహ్మణ్యం, నందకుమార్, మాడ శ్రీనివాసులు, సుబ్రమణ్యం, రాజారెడ్డి, పూజారి శీను, నాయకులు, కార్యకర్తలు, ఎన్.వి.ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు



విశాలాంధ్ర - గూడూరు : యు.టి.ఎఫ్. స్వర్ణోత్సవాల్లో భాగంగా గూడూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు విడివిడిగా ఈ క్రీడలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను జిల్లా స్థాయి క్రీడా పోటీలకు పంపుతామన్నారు. ఈనెల 29 న జిల్లా స్థాయి క్రీడా పోటీలు జరుగుతాయి అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుధీర్, వాసుదేవరావు, మండల నాయకులు రవి,మురళి సింగ్, మురళి మోహన్, నాగేశ్వరరావు, ప్రాణేష్, ప్రసాద్, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గత పాలకులు చేయలేని అభివృద్ధిని చేసి చూపిస్తాం

ప్రజా వేదికలో సంక్షేమ అభివృద్ధి విషయాలను ప్రస్తావించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం:"మా మంచి ప్రభుత్వం " ద్వారా మారుమూల ప్రాంతం నుంచే "అభివృద్ధికి పట్టం" కడతామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించి,ఎన్నో కష్టాలను అధిగమించి నూరు రోజుల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చంద్రగిరి నియోజకవర్గం యర్రావారిపాళ్యం మండలం, ఉస్తికాయలపెంట పంచాయతీలో మరియు చిన్న గొట్టి మండలం పంచాయతీలో ఎంయల్ఏ నాని ఆదివారం అధికారులు,మండల కూటమి పార్టీల నాయకులతో కలిసి మా మంచి ప్రభుత్వం ప్రజావేదికను నిర్వహించారు.గ్రామాలకు చేరుకున్న తమ అభిమాన నాయకుడు నానికి యువత టపా కాయలు పేల్చుతూ జయ జయ ద్వానాలు చేస్తూ ఉండగా, మహిళలు మంగళ హారతులు పడుతూ అపూర్వంగా స్వాగతం పలికారు. యర్రావారిపాళ్యం మండలంలోని ఉస్తికాయల పెంట పంచాయితీ చిట్టచివరిదని ఇక్కడికి నియోజకవర్గం ప్రజాప్రతినిధిగా ప్రజల కోసం పులివర్తి నాని రావటం ఎంతో సంతోషకరమని స్థానికులు ఆనందోత్సాహాలతో తెలియపరిచారు. ఎమ్మెల్యేనే తమ గ్రామానికి వచ్చాడంటే ఇక తమ ప్రాంత అభివృద్ధి పరుగులు పెడుతుందనటంలో సందేహం లేదని,తమ సంక్షేమానికి ఇంక డోకా ఉండబోదన్న ఆశాభావం అక్కడి ప్రజలు వ్యక్తపరిచారు.స్థానికులు తెలిపిన సమస్యల వివరాలను విన్న అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ పెద్దాయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ నాయకుడు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల ఆధ్వర్యంలో అభివృద్ధి చేయడానికి తాను కంకణ బద్ధుడై పని చేస్తానని చెప్పారు.ఇప్పటికే రెడ్డివారి పల్లికి,ఎస్ లక్ష్మయ్య ఎగువ దిగువ హరిజనవాడల పొలాలకు, పడమటిపల్లికి ఉస్తికాయల పెంట, కంసాలిపల్లి తదితర గ్రామాలకు రోడ్లు ఏర్పాటు చేయటానికి, స్మశానాలు అభివృద్ధి చేయటానికి, తాగునీటి సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వానికి అంచనాలతో కూడిన నివేదికలు పంపామని సభ ముందుంచారు. క రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వం హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపైనే దృష్టి సారిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అండదండలతో తనదైన శైలిలో పాలన ప్రారంభించాడని చెప్పారు. స్థానికంగా తలకోన జలపాతం నుంచి పరుగులెత్తే నీటికి నడక నేర్పే విధంగా అన్ని చెరువులకు ఆ నీటిని అనుసంధానం చేసి తాగునీరు,సాగునీటికి సమస్య లేకుండా తీర్చటానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాని గర్భిణీలకు పసుపు కుంకుమలతో కూడిన సారెను అందించి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. గర్భవతులు బాలింతలు చిన్నపిల్లలు కిశోర బాలికలు ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందించే సంతుల్య పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాణ్యమైన పౌష్టిక ఆహార పదార్థాలను సరఫరా చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు తాసిల్దార్లు ఇతర శాఖల అధికారులు సచివాలయ కార్యదర్శులు సిబ్బంది కూటమి మండల నాయకులు యువత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ప్రాణాలను యమపాశంలా కబళిస్తున్న వన పిశాచులు

విశాలాంధ్ర- వరదయ్యపాలెం : తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం తొండంబట్టు పంచాయతీ నాగనం దపురం గ్రామం రోడ్డుకు విరువైపులా చెట్లులు రోడ్డు పై విరుచుకు పడటంతో గ్రామస్తులు, ఉద్యోగస్తులు, స్కూల్ వ్యాన్లు, వాహనదారులు చాలా ఇబ్బంది గురవుతున్నారు. కనీసం రాత్రిపూట ఏమాత్రం జాడ మారిన బతుకుతామా? బతుకుమా?..అనే ఆలోచనలో గ్రామస్తులు భయం ఆందోళనకు గురవుతున్నారు. రోడ్డుపై ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించాలని ఉన్నతాధికారులని గ్రామస్తులు ప్రాధేయపడుతున్నారు.

ఆలయం నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణం లోని కామ్రేడ్డుచ్చలపల్లి సుందరయ్య కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సీతారామాంజనేయ ఆలయానికి నూతన కమిటీ ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్ర మానికి భవన నిర్మాణ కార్మిక సంఘం వ్యవస్థాపకులు పుట్టా. శంకరయ్య, అధ్యక్ష, కార్యదర్శులు,రఫీ, సేలం సేకరాచారి, బండి కిష్టయ్య ల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. మందిరానికి చైర్మన్ గా కాకర్ల శ్రీనివాసులు, వైస్ చైర్మన్ గా వేముల కమలాకర్, కార్యదర్శిగా పి.శ్రీనివాసులు శెట్టి, కమిటీ సభ్యులుగా ఆర్. నాగరాజు, సి.రమేష్, పి.నరేష్, పి.గురవయ్య, వెంకటేశ్వర్లు, టీ. పోలయ్య, బి.సునీల్, వి.సుధీర్, ఎన్.మునేంద్ర, వై.నాగూర్ లను ఎన్నుకోవడం జరిగింది.

దుకాణాలను దగ్ధం చేసిన దుండగులు

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణంలో బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట డివైడర్ ల పై ఉన్న సంచార జాతులకు చెందిన మూడు దుకాణాలను గుర్తు తెలియని దుండగులు శనివారం అర్ధరాత్రి దగ్ధం చేశారు. సంచార జాతుల వారు గత 50 ఏళ్లకు పైగా బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు.పట్టణానికి చెందిన ఓ వ్యక్తి తన స్థలానికి ముందు సంచార జాతులు దుకాణాలు ఏర్పాటు చేసుకొని ఇబ్బంది కలిగిస్తున్నారని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో కోర్టు ఉత్తర్వుల మేరకు ఈ ఏడాది జనవరిలో మున్సిపల్ అధికారులు, పోలీసుల సహకారంతో సంచారజాతుల దుకాణాలను తొలగించారు. కాగా వారికి ప్రత్యామ్నాయం చూపకపోవడంతో సంచార జాతులు దర్గా రోడ్ లోని డివైడర్లపై గుడారాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు సాగించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు సంచార జాతర దుకాణాలను దగ్ధం చేశారు. తమ వ్యాపారాలకు అడ్డు తగులుతున్నారన్న దురాలోచనతో కొందరు బడా వ్యక్తులు తమ దుకాణాలను దగ్ధం చేశారని సంచార జాతులు ఆరోపిస్తున్నారు. ఆదివారం రోడ్డుపై బైఠాయించి తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు.తమ దుకాణాల దగ్ధం కావడంతో పూర్తిస్థాయిలో నష్టపోయామని తమకు న్యాయం చేయాలన్నారు.

ఆర్టీసీ కార్గో ఏజెంట్ పై దాడి-కేసు నమోదు

విశాలాంధ్ర-వరదయ్యపాలెం : వరదయ్యపాలెం ఆర్టీసీ బస్టాండ్‌లో (పివిఆర్) ట్రావెల్స్ బస్సు డ్రైవర్ పార్కింగ్ చేసి వెళ్ళిపోయాడు. అరగంట తర్వాత వచ్చిన డ్రైవర్ ని బస్టాండ్ లోని స్వీట్ షాప్ దుకాణ యజమాని డ్రైవర్ ఆర్టీసీ బస్టాండ్ లో ప్రైవేట్ వాహనాలు ఇంత సేపు పెట్టకూడదు అని చెప్పడంతో వాగ్వాదం మొదలయింది.అక్కడే ఉన్న ఆర్టీసీ కార్గో ఏజెంట్ ఆర్టీసీ బస్టాండ్ లో ప్రైవేటు వాహనాలు నిలపకూడదని డ్రైవర్ కి తెలపడంతో ఆగ్రహం చెందిన డ్రైవర్ భాస్కర్ ఏజెంట్ పై దుర్భషలాడుతూ అకారణంగా దాడి చేశారు. ఇదే విషయాన్ని ఆర్టీసీ కార్గో ఏజెంట్ డిపో మేనేజర్ సత్యవేడు డిపో మేనేజర్ కు సమాచారం ఇచ్చారు.డిపో మేనేజర్ సూచనల మేరకు వరదయ్యపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఎస్ ఐ మల్లికార్జున విచారణ చేసి ఆర్టీసీ కార్గో ఏజెంట్ పై దాడి చేసిన డ్రైవర్ భాస్కర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పారిశుద్ధ కార్మికులు హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - పుంగనూరు: మున్సిపల్ పరిధిలో పనిచేసే పారిశుద్ధ కార్మికుల ఆరోగ్యమే మహాభాగ్యం అనే లక్ష్యంతో కార్యాలయ ఆవరణంలో నిర్వహించే హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ హెల్త్ క్యాంపులో పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా సోమవారం మధ్యాహ్నం మూడు గంటల కు బి ఎం ఎస్ లో బాగున్నామ నందు ఇదే మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రహదారి నియమాలను పాటిద్దాం :డీఎస్పీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వాహన చోదకులు ప్రతి ఒక్కరూ రహదారి నియమాలను పాటించాలని శ్రీకాళహస్తి డీయస్పీ నరసింహమూర్తి సూచించారు. యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకాళహస్తి పోలీసులు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పెళ్లి మండపం కూడలిలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డీయస్పీ నరసింహమూర్తి మాట్లాడుతూ... ప్రమాదాలు నివారించాలంటే ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పని సరిగా శిరస్త్రాణం ధరించాలన్నారు. ఇక కారు నడిపే వారు సీటు ధరించాలన్నారు. వేగం కంటే ప్రాణం ముఖ్యమని చోదకులు ప్రతి ఒక్కరూ గమనించాలని నరసింహమూర్తి అన్నారు. అంతకు మునుపు యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీసు వారు పోలీసులకు రెయిన్ కోట్లు పంపిణీ చేశారు. ఇక పోలీసులు ట్రాఫిక్ లో పని చేసే సిబ్బందికి అవసరమైన సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐ గోపి, గ్రామీణ సీఐ రవినాయక్, 1వ పట్టణ సబ్ ఇన్ స్పెక్టరు సుధాకర్ రెడ్డి, యంగ్ ఎంప్లాయ్ సోషల్ సర్వీస్ ప్రెసిడెంట్ హేమ కుమార్, వైస్ ప్రెసిడెంట్ సాయి కిరణ్, సంస్థ సభ్యులు ప్రదీప్ కుమార్, మునస్వామి, చంద్రకాంత్, సాయి, రాజా, సురేష్, శ్రీనివాసులు, కాంగ్రెస్, ఆదర్శ, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు మహాసభను జయప్రదం చేయండి
-డాక్టర్ గుమ్మడిపూడి దశరథాచారి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని శుక బ్రహ్మాశ్రమం వద్ద ఈ నెల 24వ తేదీ మంగళవారం ఉదయం 10గంటలకు జరగనున్న రైతు మహాసభను జయప్రదం చేయాలని శ్రీకాళహస్తి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ డైరెక్టరు డాక్టర్ గుమ్మడిపూడి దశరథాచారి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తిలో ఆదివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. బలరామ జయంతి సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ అధ్యక్షతన ఈ రైతు మహాసభ జరుగుతుందని దశరథాచారి తెలిపారు. భారతీయ కిసాన్ సంఘ్ రాజకీయాలకు అతీతంగా రైతు చేత, రైతుల కొరకు, రైతులచే ఎన్నుకున్న సంస్థ అన్నారు. దేశవ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి రైతులను సంఘటిత పరచి... రైతాంగ శిక్షణ నిర్మాణం చేసి వారి సమస్యలను పరిష్కరిస్తుందని ఆయన తెలిపారు. భారత్ కిసాన్ సంఘ్ 1979లో రాజస్థాన్ రాష్ట్రంలోని కోటలో ప్రారంభమైందన్నారు. నేడు అది దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. రైతు మహాసభలో తిరుపతి జిల్లాలోని ఆదర్శ రైతులను సన్మానిస్తామని దశరథాచారి తెలిపారు. జిల్లాలోని రైతులందరూ పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ రైతు మహాసభకు ముఖ్య అతిథిగా ఉత్తరప్రదేశ్ కు చెందిన శరణానందస్వామి, జలగం కుమార్ స్వామి, చంద్రశేఖర్ రెడ్డి హాజరు అవుతున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా రైతులు పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని దశరథాచారి కోరారు. ఈ సమావేశంలో జలగం శ్యామ్, జయచంద్ర నాయుడు, పి.రాజేంద్ర పి చెంగల్ రాయలు,.మునిరాజా పాల్గొన్నారు.

ఐఎస్‌బి లో పీజీ కోర్సులు ప్రారంభం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో 20 నెలల పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం ని ప్రారంభించినట్లు ఆ కళాశాల డీన్ ప్రొఫెసర్ మదన్ పిల్లుట్ల తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐఎస్‌బి 2001లో కార్యకలాపాలు ప్రారంభించినప్పటి నుండి మేనేజ్‌మెంట్ విద్యలో కొత్త బెంచ్ మార్క్‌లను నెలకొల్పడానికి, ప్రపంచానికి భవిష్యత్తు నాయకులను తీర్చిదిద్దే లక్ష్యంలో మరో సంచలనాత్మక ప్రోగ్రాం - పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ ఫర్ యంగ్ లీడర్స్ ప్రారంభించినట్లు తెలిపారు. 2025 మధ్య నుండి ప్రారంభమయ్యే ఈ 20 నెలల పీజీపీ వైఎల్ లో బిజినెస్ డిజైన్ ల్యాబ్, ఇన్నోవేషన్ ల్యాబ్‌తో సహ ముఖ్యమైన అనుభవపూర్వక అభ్యాస భాగాలు చేర్చి పాఠ్యాంశాలు రూపొందించ బడ్డాయి. దీనిలో విద్యార్థులు తప్పనిసరిగా రెండు నెలల వేసవి ఇంటర్న్‌షిప్‌ను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఐఎస్ బి, ఇతర అత్యుత్తమ అంతర్జాతీయ బి-పాఠశాలల నుండి ప్రఖ్యాత అధ్యాపకులు బోధిస్తారని వెల్లడించారు. 2025-27 విద్యా సంవత్సరానికి ప్రోగ్రామ్ ఫీజు రూ. 21,65,000 ం జీఎస్టీ, వసతి రుసుము రూ. 3,95,000. మెరిట్, మెరిట్-కమ్-నీడ్ ప్రమాణాల ఆధారంగా 40-50% తరగతి ఆధారిత స్కాలర్‌షిప్‌లు ఇవ్వబడతాయి. మెరిట్ స్కాలర్‌షిప్‌లు అర్హులైన అభ్యర్థులకు 100% ట్యూషన్ మినహాయింపును పొందవచ్చుని, ఆసక్తి గల విద్యార్థుల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వారాహి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి: ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర-తిరుపతి : వారాహి మహారథ యాత్రను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. ఆదివారం ఉదయం జీలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం వారాహి అమ్మవారికి ఆదివరాహి శక్తిపీఠం మహారుద్ర వారాహి స్వామి పూజలు చేశారు. పూజలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొని కొబ్బరి కాయ కొట్టి యాత్రను ప్రారంభించారు. వారాహి అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని మొక్కుకున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. రథ యాత్ర లో భక్తులు పాల్గొని ఆమె కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని చూస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లపై వారాహి అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలనీ కోరుకున్నట్లు ఆయన చెప్పారు. వారాహి మహా రథ యాత్ర ను ఆదివారాహి శక్తి పీఠం, త్రిశక్తి వారాహి శక్తి పీఠం సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మబ్బు దేవ నారాయణ రెడ్డి, కార్పొరేటర్ అన్నా అనిత, బిజి కృష్ణ యాదవ్, బాల, జనసేన నాయకులు భాను చౌదరి, గోపి రాయల్, చెన్నారెడ్డి కాలనీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ఉత్తరప్రదేశ్ ఐఏఎస్ అధికారి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని ఆదివారం ఉత్తరప్రదేశ్ కు చెందిన ఐఏఎస్ అధికారి సంజయ్ సింగ్ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

రాహు-కేతు పూజల్లో సినీనటి నమిత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే ప్రత్యేక రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో ఆదివారం సినీనటి నమిత పాల్గొన్నారు. ఆలయ అధికారులు ఈమెకు స్వాగతం పలికారు. నమిత మొదట రాహు-కేతు పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని
విజయవంతం చేయండి
టిడిపి మండల అధ్యక్షులు మాధవరెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని మంగళం గ్రామం నందు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమాన్ని సోమవారం రోజునిర్వహించడం జరుగుతుందని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి తెలియజేశారు ఈ కార్యక్రమం ం ఈ 100 రోజుల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే రోజుల్లో ప్రజల అభివృద్ధికి చేయాల్సిన అంశాలపై ఈ కార్యక్రమంలో కోరడం జరుగుతుందన్నారు స్వచ్ఛందంగా ప్రజలు కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు మండల అధికారులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు.

బిజెపి జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్‌కు
ఘన స్వాగతం పలికిన కోలా ఆనంద్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నందు ఢిల్లీ నుంచి ఎయిర్ ఇండియా విమానంలో తిరుపతికి తన కుటుంబ సభ్యులతో చేరుకున్న బిజెపి జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్ కి శ్రీకాళహస్తీశ్వరా స్వామి వారి దేవస్థాన శేష వస్త్రం కప్పి, తీర్థప్రసాదాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ అరవింద్ మీనన్ పశ్చిమ బెంగాల్ లో అట్టడుగు స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించి, అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు బిజెపి కైవసం చేసుకుందని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీజేపీ పార్టీ సభ్యత్వాలు నమోదు ప్రక్రియకు ఇన్చార్జిగా జాతీయ పార్టీ నియమించిదని కోలా ఆనంద్ తెలిపారు. అనంతరం తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారి దర్శార్థం బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాసులు, జిల్లా కమిటీ అధ్యక్షులు చంద్రప్ప, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జ్ఞానగారి పోలయ్య, గిరిధర్ సాయి, నాని, చైతన్య రాయల్, తానికొండల భరత్ కుమార్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (పశ్చిమ), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం.: U65922MH2005PLC272501

స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి **వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్** అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు, **రుణగ్రహీత శ్రీ/శ్రీమతి నాంపల్లి నాగార్జున (రుణగ్రహీత), శ్రీ/శ్రీమతి దేవి ఎన్ (సహ-రుణ గ్రహీత), శ్రీ/శ్రీమతి చిన్నపాప (సహ-రుణగ్రహీత)** లకు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా డిమాండ్ నోటీసులో పేర్కొన్నట్లుగా అకౌంట్ నంబరు **HL000000056325** లో బకాయిన పడిన మొత్తం **13-జూన్-24** నాటికి **రూ. 1078629/- (పది లక్షల డెబ్బై ఎనిమిది వేల ఆరువందల ఇరవైతొమ్మిది రూపాయలు మాత్రమే)**లను దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటితో చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ **20- జూన్-2024** న డిమాండ్ నోటీసులు జారీ చేయడమైనది.
రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనలతో చదివే సెక్షన్ 13(4) క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **17/09/2024** న లాంఛనప్రాయంగా స్వాధీన చేసుకున్నట్లు రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూ ఇవ్వడమైనది.
ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని, ఈ ఆస్తితో ఏవైనా లావాదేవీలు **రూ. 1078629/- (పది లక్షల డెబ్బై ఎనిమిది వేల ఆరువందల ఇరవైతొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైన వాటి కొరకు **వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (తిరుపతి బ్రాంచ్)** చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత. హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

స్థిర ఆస్తి వివరాలు

సర్వే నం.1152-2ఎ, వార్డ్ నం.11, చిన్నస్వామిరెడ్డి పల్లి గ్రామం ఖాతాలు, పాలకల గ్రామం మరియు గ్రామ పంచాయతీ, బరాల మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-517130. 990 చదరపు అడుగులు లేదా 110 చదరపు గజాల కొలత.

తేదీ: 23.09.2024
ప్రదేశము: చిత్తూరు
అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

పాండూరు గ్రామ రెవిన్యూలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం

హెచ్చరిక బోర్డ్ లను సైతం లెక్కచెయ్యని భూకబ్జాదారులు

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంలోని పాండూరు సచివాలయ పరిధిలోని భూములను ఆక్రమిస్తున్న భూకబ్జాదారులపై చర్యలు చేపట్టడంలో మీనమేషాలు లెక్కిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు. ప్రభుత్వాలు మారుతున్న రెవిన్యూ శాఖ నిర్లక్ష్యంపై తీవ్రస్థాయిలో మండిపడుతున్న గ్రామస్తులు ప్రభుత్వ భూములులో ప్రవేశిస్తే కఠిన చర్యలు చేపడతామంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన రెవిన్యూ అధికారులు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన భూములు యధేచ్ఛగా అన్యాక్రాంతం అవుతున్నా చర్యలు చేపట్టకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్రస్థాయిలో మండిపడుతున్న ఘటన తిరుపతి జిల్లా వరదయ్యపాళెం మండలం పాండూరు రెవిన్యూలో నెలకొనిఉంది.గ్రామస్తుల సమాచరం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పాండూరు రెవిన్యూ లోని సర్వే నెం.915లో 4.26 ఎకరాల కు హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిగా నిర్ధారిస్తూ రెవిన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. గతంలో ఈ భూముల్లో 1.70 ఎకరాలకు సంబంధించి నకలీ పట్టాలను కూడా అధికారులు రద్దు చేయడం జరిగింది. అయితే ప్రస్తుతం ఈ భూముల్లో అక్రమంగా ప్రవేశిస్తున్న కబ్జాదారులు, రెవిన్యూ అధికారులకు తాయితాలు సమర్పించుకుని నకిలీ పట్టాలను పొందాలని ప్రయత్నిస్తున్నట్లు సమాఛారం. ఇక్కడ ఉన్నటువంటి ప్రభుత్వ ప్రజా సామాజిక సేవలను అందించే సచివాలయం కు దారిలేకపోకుండా కబ్జాదారులు వ్యవహరించిన సంఘటనలు సమస్యగా మారినా, అప్పటి తహసిల్దారు చట్టబద్ధంగా వ్యవహరించి, విచారించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను లెక్కచేయకుండా గ్రామానికి చెందిన పలువురు ఆ భూములలో ప్రవేశించి కబ్జాలకు పాల్పడుతున్నారు.ఇలా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా, దాంతో గ్రామంలో గతంలోని సమస్యలు పునరావృతమయ్య విధంగా పరిస్థితులు ఏర్పడుతున్నా మండల రెవిన్యూలో ఏమాత్రం చలనం లేకపోగా, మండల రెవిన్యూ వ్యవస్థ పూర్తిగా నిద్రావస్థలోకి జారుకున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ భూములను అక్రమంగా అన్యాక్రాంతం అవుతున్నా, చర్యలు చేపట్టడంలో రెవిన్యూ అధికారులు చూపుతున్న నిర్లక్ష్య వైఖరి పలు అనుమానాలకు తావిస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.కలెక్టర్‌ను ఆశ్రయిస్తాంమండల రెవిన్యూ అధికారుల తీరుపై ఫిర్యాదుకు సిద్ధంవరదయ్యపాళెం మండలంలో ప్రభుత్వ భూములను మండల రెవిన్యూ అధికారుల ప్రోద్భలంతోనే అన్యాక్రాంతం అవుతున్నట్లు పాండూరు గ్రామవాసులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ హెచ్చరిక బోర్డ్ ఏర్పాటు చేసి ఆరునెలలు అయినా గడవక ముందే మళ్ళీ అదే భూముల్లో ధైర్యంగా కబ్జాలకు పాల్పడుతున్నారంటే అధికారుల అండదండలు ఎంత వరకు ఉన్నాయో ఆలోచించాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు అంటున్నారు.జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించి, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, మండల రెవిన్యూ అధికారుల నిర్లక్ష్య ధోరణిపై ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.

మర్రి ఢిల్లీ బాబుకు

మథర్ థెరిస్సా ఇంటరనేషనల్ అవార్డు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గంలోని పుత్తూరులో వున్న ఉత్తమ సంఘ సేవకులు మర్రి ఢిల్లీ బాబుకు 2024 మథర్ థెరిస్సా ఇంటరనేషనల్ అవార్డు దక్కింది. ఈ అవార్డును తమిళనాడులోని తిరుచ్చి హెూటల్ అరుణలో ప్రధానం చేశారు. గత 25 సంవత్సరాలుగాసామాజిక,విద్యా,మహిళలు పిల్లలుకు సంబందించిన ప్రభుత్వేతర కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ఈ అవార్డును తౌలసా మెక్సికో (అమెరికా) యునివర్శిటి ఇండియన్ చైర్మన్ డాక్టర్ వి. కట్టబొమ్మన్ ద్వారా జిల్లా ఇంచార్జి బాలు అందించారు. ఈ అవార్డు రావడంతో ఆయనను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ విన్నర్స్కార్యదర్శి ఎండి అమల, బిసిఐ టి కోఆర్డినేటర్ బాలు పాల్గొన్నారు.

నేరాల కట్టడికే కార్డన్ సెర్చ్

విశాలాంధ్ర-గూడూరు:

ప్రజలు నివసించే ప్రాంతాల్లో అనుమానిత వ్యక్తులు ఏమైనా ఉన్నట్లయితే వెంటనే సంబధిత పోలీసు స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని గూడూరు డిఎస్పీ రమణ కుమార్ ప్రజలను కోరారు.జిల్లా సుబ్బారాయుడు ఆదేశాల మేరకు పోలీసు బలగాలతో కలిసి ఆదివారం గూడూరు రెండో పట్టణ పరిధిలోని నివాస ప్రాంతాల్లో (కార్డాన్ సెర్చ్) తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పత్రాలు లేని వాహనాలను అదుపులోకి తీసుకుని రికార్డులు లేని వాహనాలను సీజ్ చేశారు.ఈ సందర్భంగా గూడూరు డి.ఎస్పి రమణ కుమార్ మాట్లాడుతూ గూడూరు శివార్లలో నిత్యం పోలీసు నిఘా కొనసాగుతుందన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డులో కల్తీపై

కూటమి ప్రభుత్వం నిరసన -దిష్టిబొమ్మల దగ్ధం

విశాలాంధ్ర - పుంగనూరు: ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన తిరుపతి తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రసాదం లడ్డూలో గత వైసిపి ప్రభుత్వ పాలకులు జంతువుల కొవ్వు చేప నూనె కల్తీ చేసి స్వామివారిని అపవిత్రం చేయడంతో ఆదివారం రోజున కూటమి ప్రభుత్వానికి చెందిన టిడిపి జనసేన బిజెపి నాయకులు పట్టణంలోని గోకుల్ సర్కిల్ నందు నిరసన కార్యక్రమం చేపట్టి వైసిపి ప్రభుత్వానికి చెందిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అప్పటి టీటీడీ చైర్మన్లు వై వి సుబ్బారెడ్డి కరుణాకర్ రెడ్డి ఈవో ధర్మారెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి జనసేన పార్టీ మండల అధ్యక్షులు విరుపాక్షి బిజెపి జిల్లా ఎస్సీ సెల్ నాయకులు నరసింహులు మాట్లాడుతూ తిరుపతి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఉన్నారన్నారు అలాంటి ప్రసిద్ధిగాంచిన పవిత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదంలో వైయస్సార్ పార్టీ ప్రభుత్వం హయాంలో జంతువుల కొవ్వు చేప నూనె కల్తీ చేయడం ఏమైనా చెలియా అన్నారు దీనివలన స్వామి వారి భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు స్వామివారి ఆలయాన్ని అపవిత్రం చేసి భక్తులను తీవ్ర ఆందోళనకు గురి చేయడం జరిగిందన్నారు ఇలాంటి మూరు?లను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ అంశంపై యావత్తు హిందూ సమాజం నిరసన తెలుపవలసిన అవసరం ఉందన్నారు కల్తీకి బాధ్యులైన వారిని వదిలి పెడితే మేము ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు రాబోయే రోజుల్లో నిరసన కార్యక్రమాలు ఉధృతం అవుతాయని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్ టిడిపి నాయకులు రాజంపేట పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం రాజు జనసేన జిల్లా ప్రోగ్రామ్ సెక్రెటరీ చైతన్య రాయల్ టిడిపి యువ నాయకులు దినేష్ ఐ టి డి పి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

-జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎస్.చంద్రశేఖర్

విశాలాంధ్ర-తొట్టంబేడు: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఎస్. చంద్రశేఖర్ అన్నారు. తొట్టంబేడు ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో ఆదివారం తల్లిదండ్రుల సమావేశం, స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహ పరిసరాలు శుభ్రం చేశారు. అదేవిధంగా వసతి గృహ ప్రాంగణంలో కొబ్బరి మొక్కలు నాటారు. వసతి గృహంలో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. అంతకు మునుపు ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి బాల్యం నుంచి ఒక ఉన్నత ఆశయంతో ముందుకు పోవాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావంతో చదివితే అనుకున్న లక్ష్యం సులభంగా చేరవచ్చన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవ అలవరచు కోవాలని చంద్రశేఖర్ సూచించారు. భావి పౌరులైన విద్యార్థులు గొప్ప వ్యక్తులుగా ఎదిగితే మంచి సమాజం నిర్మాణం అవుతుందని చంద్రశేఖర్ అభిప్రాయపడ్డారు. ఇందుకోసం ప్రతి విద్యార్థి బాల్యం నుంచే కృషి చేయాలని ఆయన కోరుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకుని వసతి గృహానికి, తల్లిదండ్రులకు మంచి తేవాలన్నారు. తొట్టంబేడు బాలికల వసతి గృహంలో గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారని.... ఈ విద్యా సంవత్సరంలో కూడా అదేవిధంగా ఫలితాలు సాధించడానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఇందుకు తనవంతు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇక విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వ వసతి గృహాల్లో నాణ్యమైన ఆహారం అందిస్తోందన్నారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని వసతి గృహంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే 'స్వచ్ఛత హీ సేవ' కార్యక్రమం నిర్వహించినట్లు చంద్రశేఖర్ ఈ సందర్భంగా తెలిపారు. తమ పిల్లలు ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి విద్యార్థులు తల్లిదండ్రులు కూడా సహకరించాలని ఆయన సూచించారు. వసతి గృహాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని చంద్రశేఖర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ వార్డెను విజయకుమారి, పదవ తరగతి ట్యూటర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అప్పుస్మా ఆద్వర్యంలో ఉత్తమ ఉపాద్యాయు అవార్డులు ప్రదానం

విశాలాంధ్ర-తిరుపతి : స్థానిక తిరుపతి జిల్లా తిరుపతిలోని సాంస్కృతి విద్యాపీఠ ఆడిటోరియంలో ఈరోజు అపుస్మ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానోత్సవం జరిగినది ఈ ప్రధాన ఉత్సవానికి ముఖ్యఅతిథిగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,సంస్కృతి సెంట్రల్ యూనివర్సిటీ వీ.సి. ఆచార్య కృష్ణమూర్తి, తిరుపతి. డి ఇ ఓ డాఎశేఖర్, డిప్యూటీ డి ఇ ఓ లు బాలాజీ మరియు ప్రభాకర్ రాజు, అప్పుస్మా రాయలసీమ జోన్ అధ్యక్షులు డాఎఎన్.విశ్వనాథ్ రెడ్డి,అప్పుస్మా నాయకులు నరసింహారెడ్డి, పోతిరెడ్డి ,వెంకట రమణారెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, వెంకటేశ్వర్లు,భాస్కర్ రాజు,జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రధానోత్సవం జరిగినది.ఈ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఉత్సవానికి తిరుపతి జిల్లాలోని ఏడు నియోజకవర్గానికి చెందిన దాదాపు 600 మంది ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపిక చేసి వారి అందరికీ అవార్డును ప్రధానం చేయడం జరిగింది. తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ఎయిడ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ నిర్వహించిన సభలో పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు నా చేతి ద్వారా ఇంత మంది ఉపాధ్యాయులకు అవార్డు ప్రధాన చేయడం నాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు, సమాజం అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చేసేటువంటి సేవ ఎంతో ఉన్నతమైంది అని తెలిపారు.